# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12మంగళవారం 01 ఏప్రిల్ 2025    DIGITAL EDITION




# హెచ్ సి ఏ - ఎస్ ఆర్ హెచ్
# వివాదంపై సీఎం సీరియస్

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ క్రికెట్ సంఘం, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య కొన్ని రోజులుగా తీవ్ర వివాదం కొనసాగుతోంది. కాంప్లిమెంటరీ పాస్‌ల కోసం హెచ్‌సీఏ ఉన్నతాధికారులు కొందరు ఎస్‌ఆర్‌హెచ్ ఫ్రాంఛైజీని బెదిరిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చలకు దారితీస్తున్నాయి.కారణంగానే ఎస్‌ఆర్‌హెచ్ తమ హోమ్ గ్రౌండ్ అయిన ఉప్పల్ స్టేడియంను విడిచిపెట్టొచ్చన్న వాదన వినిపిస్తోంది. తాజాగా ఈ వివాదంపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. ఈ వివాదానికి సంబంధించి పూర్తి వివరాలను తన కార్యాలయం ద్వారా సేకరించారు. అంతేకాకుండా ఈ అంశంపై దర్యాప్తు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే పాసుల విషయంలో హెచ్‌సీఏ, ఎస్‌ఆర్‌హెచ్ మధ్య జరుగుతున్న వివాదం తారాస్థాయికి చేరుతుండటంతోనే సీఎం జోక్యం చేరసుకున్నారని, ఈ అంశాన్ని ఎస్‌ఆర్‌హెచ్ ఫ్రాంఛైజీ యాజమన్యం ఆయన దృష్టికి తీసుకెళ్లిందని తెలుస్తోంది.అయితే ఐపీఎస్ 2025 ఒప్పందం ప్రకారం 10శాతం టికెట్లు హెచ్‌సీఏకు ఇవ్వాల్సి ఉంటుంది. అందులో భాగంగా 50 టికెట్ల సామర్థ్యం ఉన్న కార్పొరేట్ బాక్స్‌ను హెచ్‌సీఏకు కేటాయించారు. కానీ ఈ ఏడాది ఆ బాక్స్ సామర్థ్యం 30కి తగ్గింది. దీంతో తమకు అదనంగా మరో 20 టికెట్లు ఇవ్వాలని హెచ్‌సీఏ డిమాండ్ చేసింది. దీనిపై చర్చించాలని ఎస్‌ఆర్‌హెచ్ ప్రతినిధులు సూచించారు. దీంతో ఒక మ్యాచ్ సందర్భంగా ఆ హెచ్‌సీఏ ప్రతినిధులు తమ కార్పొరేట్ బాక్స్‌కు తాళం వేశారు. తమకు రావాల్సిన అదనపు 20 టికెట్లు ఇస్తేనే తాళం తీస్తామని హెచ్‌సీఏ ప్రతినిధులు చెప్పారని టాక్ నడుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఎస్‌ఆర్‌హెచ్ జనరల్ మేనేజర్ శ్రీనాథ్.. హెచ్‌సీఏ కోశాధికారి శ్రీనివాస్ రావుకు లేఖ రాసినట్లు సమాచారం.

## తెలంగాణ యువతకు గుడ్ న్యూస్...

# రాజీవ్‌యువ వికాసం దరఖాస్తు గడువు పెంపు..

ప్రజా గొంతుక డెస్క్ రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు గడువును ప్రభుత్వం పొడిగించింది. అభ్యర్థులు ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు కీలక నిర్ణయాలు ప్రకటించారు. ఈ పథకానికి దరఖాస్తు ప్రక్రియపై సమీక్షించేందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు మార్గదర్శకాలను వెల్లడించారు. రేషన్ కార్డు ఉన్న వారికి ఆదాయ ధృవీకరణ పత్రం అవసరం లేదని తెలిపారు. దరఖాస్తుదారులకు తక్కువ కాగితపు పని ఉండేలా ఈ వెసులుబాటును కల్పించాలని అధికారులను ఆదేశించారు.కుల ధృవీకరణ పత్రంపై కీలక మార్గదర్శకాలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన పాత కుల ధృవీకరణ పత్రాలను కూడా అనుమతించాలని కలెక్టర్లకు సూచించారు. ఈ పథకం కింద అర్హత కలిగిన యువతీ, యువకులు ఏప్రిల్ 14 వరకు తమ దరఖాస్తులను సమర్పించుకోవాలి. అవసరమైన పత్రాలను సమయానికి అందించి, అధికారుల మార్గదర్శకాలను పాటించాలి. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మరిన్ని అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే అవకాశముందని అధికారులు తెలిపారు.



## మూడు రోజులు చిరు జల్లులు

ప్రజా గొంతుక డెస్క్ తెలుగు రాష్ట్రాల్లో భాణుడి భగభగలు జనాలను హడలెత్తిస్తున్నాయి. కేవలం మార్చి నెలలోనే ఎండలు ఠారెత్తిస్తుంటే ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి తీవ్రంగా ఉండనుంది.అయితే ఎండల నుంచి కాస్త రిలీఫ్ చెందే వార్త వాతావరణ శాఖ వెల్లడించింది. మధ్య చత్తీస్గడ్ దాని పరిసర ప్రాంతాల్లో సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడిన ఆవర్తనం బలహీనపడింది. దక్షిణ ఛత్తీస్గడ్ నుండి అంతర్గత మహారాష్ట్ర, అంతర్గత కర్ణాటక మీదుగా అంతర్గత తమిళనాడు వరకు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుంది. ఏప్రిల్ 1, 2, 3 తేదీల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.



# మరో బాంబు పేల్చిన ట్రంప్

## వాళ్లందరి వీసాలు తక్షణమే రద్దు

ప్రజా గొంతుక డెస్క్ విదేశీ విద్యార్థులపై డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం మరో బాంబు వేసింది. వందల మంది విద్యార్థుల వీసాలను రద్దు చేస్తున్నట్లు సంచలన ప్రకటన చేసింది.దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారంటూ రాత్రికి రాత్రే వీసా రద్దు మెయిల్స్ పంపినట్లు అక్కడి మీడియాలో కథనాలు వస్తున్నాయి. వీసాలు రద్దయిన విద్యార్థులు తక్షణమే దేశాన్ని వీడాలని లేదంటే బలవంతంగా తరలిస్తామని ఆ మెయిల్స్‌లో హెచ్చరించినట్టు చెప్తున్నారు. వీసాలు రద్దైన వాళ్లలో కొందరు భారతీయ విద్యార్థులు కూడా ఉన్నట్లు సమాచారం. యూనివర్సిటీలలో జరిగిన వివిధ ఆందోళనల్లో క్రియాశీలంగా వ్యవహరించిన అమెరికాలోని విదేశీ విద్యార్థులకు.. అక్కడి విదేశాంగ శాఖ మెయిల్స్ ద్వారా హెచ్చరికలు జారీ చేసింది.బ్యూరో ఆఫ్ కాన్సులర్ అఫైర్స్ వీసా నుంచి విదేశీ విద్యార్థులకు ఈమెయిల్స్ వెళ్తున్నాయి. స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలంటూ ఈమెయిల్స్ పంపింది అమెరికా. కేవలం ఆందోళనల్లో పాల్గొన్నవారికే కాకుండా అక్కడి దృశ్యాలను, జాతి వ్యతిరేక సందేశాలను సోషల్ మడియాలో షేర్ చేసిన విద్యార్థులకు.. ఆఖరికి ఆ పోస్టులకు లైకులు కొట్టినవాళ్లకు కూడా ఈ హెచ్చరికలు పంపించింది.




# ఫిలిప్పీన్స్ దేశానికి బియ్యం ఎగుమతి..

ప్రజా గొంతుక డెస్క్ 180 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉత్పత్తి జరుగుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫిలిప్పీన్స్ దేశానికి బియ్యం ఎగుమతి ఒప్పందంలో భాగంగా 12,500 మెట్రిక్ టన్నుల బియ్యం రవాణా చేసేందుకు కాకినాడ పోర్ట్‌లో ఓడను ప్రారంభించి మాట్లాడారు.ఫిలిప్పీన్స్‌కు 8 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో రేషన్ అవసరాలు తీరిన తర్వాత మిగిలిన వాటిని ఎగుమతి చేస్తున్నామన్నారు. అయితే.. 2022- -23 యాసంగి సీజన్లో టెండర్వ్డకు సంబంధించిన మిల్లులకు అప్పగించాల్సిన బకాయిలపై లెక్కలు తీస్తున్నారు. జిల్లాల వారీగా ఎంత పంపాలనే టార్గెట్‌ఇంకా నిర్దేశించలేదు. గతేడాది రాష్ట్ర సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి ఫిలిప్పీన్స్ అధికారులతో బియ్యం ఎగుమతిపై చర్చించారు. ఇవి పూర్తి కాగానే జిల్లాల వారీగా కేటాయింపు జరుగుతాయని సివిల్సప్లై అధికారులు తెలిపారు.



# పైలెట్‌గా మారిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక డెస్క్ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పైలెట్ అయ్యారు. తానే స్వయంగా ప్రైవేట్ జెట్‌ను నడిపిన వీడియోని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్టు చేశారు.చిన్న ప్రైవేట్ జెట్ విమానాన్ని నడిపిన కేతిరెడ్డి హైదరాబాద్ గగన వీధుల్లో విహరించారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన తన సోషల్ మీడియా అకౌంట్ లో పంచుకున్నారు. తన కల సాకారమైందని, ఇప్పుడు తానొక సర్టిఫైడ్ పైలెట్ అని వెల్లడించారు."ఆకాశం ఇక హద్దు కాదు... ఇది ప్రారంభం మాత్రమే. ప్రతి సవాలుకు, ప్రతి పాఠానికి, ఈ ప్రయాణంలో నాకు తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఇక మీదట అంతులేని సాహసాలే. ఒంటరిగా ఇదే నా తొలి గగన విహారం... అందుకు వింగ్స్ టీమ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను" అంటూ కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ట్వీట్ చేశారు. ఈ మేరకు తన ఫస్ట్ ఫ్లయింగ్ వీడియోను కూడా పంచుకున్నారు.



# మతసామరస్యాలకు ప్రతీక రంజాన్

- మెదక్ పట్టణంలోని పలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే
- పవిత్ర ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం పూర్తిచేసుకోవడం విశేషం
- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ప్రజా గొంతుక (మెదక్ ప్రతి నిది మార్చ్ 31)





మతసామరస్యాలకు ప్రతీక రంజాన్ పండుగ అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకోని మెదక్ పట్టణంలోని నవాపేట, గాంధీనగర్ లోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ కు పూలగుచ్ఛం అందజేసి స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్రంగా నలపై రోజుల పాటు ఉపవాస దీక్షలతో ఉంటూ రంజాన్ మాసం ను పూర్తిచేసుకోవడం విశేషం అని ఆయన అన్నారు. అనంతరం ముస్లీం మత పెద్దలకు, కార్యకర్తలకు, నాయకులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అరునార్తి రమణ, బొజ్జ పవన్, తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, తాజా మాజీ కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, దాయర రాజలింగం, బట్టి జగపతి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హఫీజ్ మోల్సాబ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మేడి మధుసూదన్ రావు, సమీ, లక్ష్మినారాయణ గౌడ్, దుర్గప్రసాద్, నిఖిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమర్, తాహేర్, అంజద్, మైసన్, రిజ్వాన్, బాని, డిజె రితీష్, మున్నా, శివరామక్రిష్ణ, శ్రీను లతో పాటు ముస్లీం మత పెద్దలు తదితరులు పాల్గోన్నారు.

# బల్మూర్ లో ఘనంగా రంజాన్ ప్రార్థనలు ఈద్గాకుతరలివచ్చినముస్లింసోదరులు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ఈ ప్రపంచంలో సర్వ మతాల సారాంశం ఒక్కటేనని, సర్వ ధర్మాలు జీవకోటి పరిరక్షణ కోసం తోడ్పాటును అందిస్తాయని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మండలంలోని కొండనాగుల,బల్మూర్,తుమ్మన్ పేట్ గ్రామంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం పెద్ద ఎత్తున ఈద్గా వద్ద ప్రార్థనలు జరిగాయి. దీనికి ఈ ప్రాంతంలోని ముస్లింలు పెద్ద ఎత్తున ఈద్గా వద్దకు వేలాదిగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అలైబలై చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ అన్ని మత గ్రంథాల సారాంశం, వాటి ధర్మాలు ఒకటేనని ఆయన తెలిపారు. రంజాన్ మాసంలో నెల రోజులపాటు జడ్పి ఉపవాస దీక్షల కారణంగా ఎంతో మహత్యం ఉంటుందని వాటి వల్ల మానవాళి ప్రశాంతమైన జీవనం కొనసాగిస్తారని పేర్కొన్నారు. పేదలను ఆదుకోవడం, దానధర్మాలు చేయడం ఈ మాసం ప్రత్యేకత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీపతి రావు,మాజీ ఎంపీటీసీ ఖదీర్, నాయకులు సంపంగి రమేష్,కిసాన్ అధ్యక్షుడు మాజీ ఎంపిటిసి కరీమా బేగం,రామస్వామి గౌడ్,బిచ్చన్న,ఎల్లికంటి శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్,ఇనాయతలి, మహమూద్, గులాం,ఇక్బాల్,సమీర్,అశ్వక్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టిలో మెరిసిన గిరిజన ఆణిముత్యం

ప్రజా గొంతుక న్యూస్//



జనగామ జిల్లా నర్మెట్ట మండలం బొమ్మకూరు గ్రామంలో గిరిజన తండా మారుమూల గ్రామంలో రాష్ట్రస్థాయి గ్రూప్ వన్ స్థాయిలో 296 ర్యాంకును మహిళ కేటగిరీలో ఆరవ స్థానాన్ని సాధించారు. వివరాల్లోకి వెళితే మారుమూల తండా బోమ్మాకూర్ గ్రామంలో లూన్సావత్ (హరిసింగ్, లత) కుమార్తె దివ్య. తండ్రి వృత్తిరీత్యా వ్యవసాయం చేసుకుంటూ గిరిజన ఆశ్రమ పాఠశాలలో కాంట్రాక్టు టీచర్ గా పనిచేస్తూ తమ పిల్లలను ఉన్నతంగా చదివించాలని తపిస్తూ చిన్నప్పటినుండే విద్యా మేలుకోలు నేర్పి రాష్ట్రస్థాయి గ్రూప్ వన్ ర్యాంకు 296 సాధించడంపై సంతోషం వ్యక్తం చేశారు.. కాగా తల్లిదండ్రులు అన్ని కష్టాలను తట్టుకుంటూ నన్ను చదివించినందుకు రుణపడి ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి గా లేదా కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ గా ఉద్యోగం వచ్చే అవకాశం ఉందని అన్నారు.

# ఘనంగా రంజాన్ పండుగ.

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 31 ( ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ%శీ% రాజోలి మండల కేంద్రంలోని ముస్లిం సోదరులు సోమవారం పవిత్ర రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈమాన్, నమాజ్, రోజా, జకాత్, హజ్ అనేవి ఇస్లామతానికి మూల స్తంభాలు లాంటివి .ఈ ఐదు సూత్రాలను రంజాన్ మాసంలో పాటించడం గొప్ప అవకాశంగా ముస్లిం సోదరులు భావిస్తారు .ప్రపంచంలోని ముస్లిం లందరికీ “పవిత్ర ఖురాన్” మార్గదర్శకమైనది. అలాంటి ఖురాన్ ఆవిష్కృతమైన సందర్భమే పవిత్ర రంజాన్ అందుకే ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. రంజాన్ మాసం అంతా ముస్లిం సోదర, సోదరీమణులు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు కఠిన ఉపవాసం ఉంటారు . ఈ మాసంలో ముస్లింసోదర ,సోదరీమణులు బ్రహ్మముహూర్తం కంటేముందే నిద్రలేచి, ఆహారాన్ని స్వీకరిస్తారు. అక్కడి నుంచి సూర్యాస్తమయం వరకు నీరు, ఆహారం, కనీసం నోటిలోని లాలాజలం కూడా మింగకుండా కఠోర ఉపవాస దీక్ష చేపడతారు. వయసు కు సంబంధం లేకుండా చిన్న, పెద్ద ముసలి వారు సైతం భక్తి శ్రద్ధలతో ఈ ఉపవాస దీక్ష లో పాల్గొంటారు. ఈ ఉపవాస దీక్షలు సహారితో ప్రారంభమై ఇఫ్తార్తో ముగుస్తాయి. రంజాన్ పండుగ రోజు ఈద్గా లో ప్రత్యేక నమాజులు చేసిన తర్వాత ముస్లింలు ముస్లిమేతరులు ఒకరినొకరుస్నేహభావంపెంపొందించుకొనుటకు ..ఆలింగణం చేసుకొని ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడంజరిగింది. ఈసందర్భంగా..ఖాజీ ముక్తార్ మియా పవిత్ర రంజాన్ పండుగను గూర్చి పై విధంగా భక్తులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ నాయకులు ముస్లిం సోదరులతో కలిసి ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు..కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాజోలి మండల ఎస్సై జగదీష్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించడం జరిగింది.

# పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

ప్రజాగొంతుక (పాపన్నపేట మార్చి 31) పాపన్నపేట మండలంలోని





దౌలపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు శ్రీకాంత్ రెడ్డి తండ్రి డాక్టర్. రాజా శ్రీధర్ రెడ్డి ఆదివారం మరణించడం జరిగింది. ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి , తాజా మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, సోమవారం దౌలపూర్ గ్రామానికి చేరుకొని శ్రీకాంత్ రెడ్డిని పరామర్శించారు. రాజా శ్రీధర్ రెడ్డి చనిపోవడం చాలా బాధాకరమన్నారు. శ్రీకాంత్ రెడ్డి కి మనోధైర్యాన్ని తెలిపారు. అదేవిధంగా కొత్తపల్లి గ్రామానికి చెందిన పిఎసిఎస్ చైర్మన్ త్యార్ల. రమేష్ గారి సతీమణి త్యార్ల. సుజాత ప్రమాదవశాత్తు నిన్న మరణించడం జరిగింది, త్యార్ల. రమేష్ గారిని పరమర్శించారు. వారికి మనో ధైర్యాన్ని తెలిపారు. వీరి వెంట మాజీ మండల రైతుబంధు అధ్యక్షులు. గడీల శ్రీనివాసరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగన్, మాజీ సర్పంచ్ లు ఆంజనేయులు, గురుమూర్తి గౌడ్. లింగారెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,నవీన్ గౌడ్, శ్రీనాథ్ రావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు వడ్ల.కుబేర్, నాయకులు సొంగ. దుర్గయ్య,చావా బాపారావు, కొత్త వెంకటేశం, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్, మెదక్ పట్టణ కన్వీనర్ తాజా మాజీ కౌన్సిలర్ మామిళ్ళ.ఆంజనేయులు, మరియు కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు ఉప్పల రతంగపాణి రెడ్డి మృతి.

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 31 (ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఉప్పల గ్రామం నివాసి రతంగపాణి రెడ్డి మలి దశ ఉద్యమంలో టిఆర్ఎస్ పుట్టిన తొలి దినాలలోనే టిఆర్ఎస్ లో చేరి అయిజమండలంలో తెలంగాణ ఉద్యమంలో చాలా కాలం పాటు పనిచేసిన రతంగపానిరెడ్డి కృషి చేసిన రతంగపాణి రెడ్డి నేడు స్వర్గస్తులైనారు. అది ఉద్యమ కాలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చేనేత కుటుంబాలు ఆత్మహత్యల పాలవుతుంటే సిరిసిల్ల చేనేత కుటుంబాలకి ఆర్థిక సాయం కోసం పార్టీ బిక్షాటన కార్యక్రమం చేపట్టింది చేనేత కార్మికులకు బిచ్చటన కోసం అలంపూర్ పట్టణానికి వెళ్తున్న క్రమంలో నాతోపాటు ఇద్దరికీ ఆక్సిడెంట్ గురై చాలా కాలం పాటు తీవ్ర అనారోగ్యానికి గురైన మళ్లీ ఉద్యమంలో పాల్గొనడం మా వెంట రావడం సభలు, సమావేశాలు వదలకుండా తిరగడం ఆయన ధైర్యానికి మెచ్చుకోవచ్చు ఆ రోజుల్లో ఊర్లో ఎంత ఒత్తిడి ఉన్నా తెలంగాణ ఉద్యమానికి ఎవరు సహకరించకపోయినా పిడికెడు మందిలో తాను ఒకటై తిరిగిన వారి మరణానికి చింతిస్తూ వారి కుటుంబం ధైర్యంతో ఉండాలని కోరుకుంటూ రథంగ పాన్ రెడ్డికి మరోసారి ఉద్యమ జోహార్లు తెలియజేస్తూ...మీ నాగర్ దొడ్డి వెంకట రాములుటిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాడ సానుభూతి తెలియజేశారు.

# రంజాన్ పండుగ సందర్భంగా ఆర్థిక సహాయం అందించిన రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



రంజాన్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు బల్మూర్ మండలంలోని మహాదేవపూర్ గ్రామంలో ఓ ముస్లిం కుటుంబానికి 25 కేజీల బియ్యం,ఇతర నిత్యవసరాలు సామాగ్రితో పాటు ఆర్థిక సహాయాన్ని బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సైదుల్,కృష్ణారెడ్డి,బాలగౌడ్, నరసింహ,మండల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుర్మయ్య, ఐఎన్టీయూసీ స్వామి గౌడ్,సుదర్శన్, చంద్ర వర్ధన్,శ్రావణ్,శ్రీను,గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లాదయతోఈఏడాదివర్షాలుపుష్కలంగాకురవాలి

-పంటలు బాగా పండి ప్రజలు రైతులు సంతోషంగా జీవించాలి,గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,
గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 31 (ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా ధరూర్ మండల్ పరిధిలోని గోనుపాడు గ్రామంలో ఈద్గా దగ్గర ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురిసి పంటలు బాగా పండాలని, తద్వారా అన్ని వర్గాల ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో జీవించేలా అల్లాను ప్రార్థించాలని ముస్లిం సోదరులను కోరారు. తెలంగాణ రాష్ట్రం గద్వాల ప్రాంతంపై అల్లా దయ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు , మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ అక్రమ అరెస్టులు తీవ్రంగా ఖండిస్తున్నాం

న్యూ డెమోక్రసీ నేత ఏం గిరి. ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



భూములను అమ్మితేనే ప్రభుత్వ పాలన సాగే పరిస్థితి నీ తీసుకొచ్చారా....? దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమిని గుంజుకొని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే విద్యార్థి వ్యతిరేక విధానాలను మానుకోవాలని, నిరసన తెలియజేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జిఅక్రమ అరెస్టులు చేయటానికి తీవ్రంగా ఖండిస్తున్నాం 2020 నూతన విద్య విధానం గొడ్డలిపెట్టుగా తయారైంది యూనివర్సిటీ ల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే చర్యలు చేపడుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం బడా కంపెనీలకు భూములు కట్టబెట్టేందుకు పూనుకుంటుంది హైదరాబాదులో కాలుష్యం పెరిగిపోయిందని ఆక్సిజన్ అందించే అడవుల చెట్లుగుట్టలు ప్రభుత్వం లాక్కొని కంపెనీలకు అప్పజెప్పితే రాబోయే రోజుల్లో అన్ని వర్గాల ప్రజలకు కష్ట కాలమే రాజ్యాంగం ద్వారా యూనివర్సిటీలకు కల్పించిన చట్టబద్ధహక్కులను కాపాడాల్సిన ప్రభుత్వమే చట్ట వ్యతిరేక చర్యలకు దిగుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 13వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్టర్ ద్వారా యూనివర్సిటీలో ఎలాంటి ఆందోళనలు నిరసనలు ధర్నాలు చేయకూడదని ఉత్తర్వులు ఇచ్చింది తక్షణమే ఉత్తర్వులను ఉప సవరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం ఉత్తర్వులకు విరుద్ధంగా వ్యవహరించే వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీ చేయడం అన్యాయం ఇది పౌర ప్రజాస్వామిక హక్కులను విద్యార్థి హక్కులను స్వేచ్ఛను రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కును నిరాకరించడమే అవుతుంది ఎన్నో ఉద్యమాలకు పుట్టినిల్లు అయినా ఉస్మానియాలో ప్రశ్నించే గొంతులను కట్టడి చేయటానికి ప్రభుత్వం కుట్ర చర్యలకు పాల్పడుతుంది ఈ పరిణామాలు చూస్తా ఉంటే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ఎన్నో అబద్ధాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది వాటి నెరవేర్చకుండా నేడు ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారిని నోరు మూయించేందుకు పడరాని పాట్లు పడుతుంది ప్రతిపాలకవర్గ పార్టీ అధికారంలో రాకముందు ఒక మాట అధికారానికి వచ్చిన తర్వాత మరొక మాట మాట్లాడటం ఒక అలవాటుగా మారిపోయింది తెలంగాణలో ఏడో గ్యారెంటీగా ప్రజలకు రాజ్యాంగం కల్పించిన చట్టబద్ధ హక్కులన్నిటిని కాపాడతామని ప్రజాస్వామ్య పద్ధతుల్లో పరిపాలన కొనసాగిస్తామని చెప్పారు నేడు రాష్ట్రంలో అందుకు భిన్నంగా పరిస్థితులు ఉన్నాయి ఈ 16నెలల కాలంలో తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు తెలంగాణలో బూటకపు ఎన్కౌంటర్లు ఉండమని చట్టబద్ధ పాలన ఉంటదని రేవంత్ రెడ్డి పదేపదే ఎన్నికల ముందు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి పరిపూర్తిగా అమలు చేయకుండా ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారు భవిష్యత్తులో ఇదే విధంగా కొనసాగితే గత పాలకులకు ఏ విధంగా ప్రజలుసమాధానం చెప్పారో అదే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తదని గుర్తు చేశారు.



# రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపినఎమ్మెల్యేదొంతిమాధవరెడ్డి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 31 మార్చి 2025.

పవిత్ర రంజాన్ పండగను పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసం. ఉపవాసం,ప్రార్థన,దానం,సేవా స్ఫూర్తి వంటి అత్యున్నత విలువలకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. త్యాగం,కరుణ,శాంతి, ప్రేమ,సామరస్యాన్ని చాటే రంజాన్ పండుగను క్రమశిక్షణతో,ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన ముస్లీంలకు పిలుపునిచ్చారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముస్లిం సమాజ అభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

# తండాలా అభివృద్ధికి ప్రత్యేక కృషి

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తండల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తుంది. ఇందిరమ్మ రాజ్యంలోనే తండాల అభివృద్ధి సాధ్యం డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు. కుల్కచర్ల,ప్రజాగొంతుక,(ఘంటసాల పెంటయ్య) :



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అంతారం పరిధిలోని బిందెంగడ్డ తండాలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 5 లక్షల రూపాయలతో డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు,మండల కార్యదర్శి గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యలో గ్రామాల్లోను తండాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ప్రతి పల్లెకు, తండాకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించడానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి బిందెగడ్డ తండా వాసులు,గ్రామ ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,మాజీ ఎంపీపీ ఆంజిలయ్య గౌడ్,మార్కెట్ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి,జెరూప్ల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గా దగ్గర ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు.

-గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బాసు హనుమంతు నాయుడు గద్వాల జిల్లా మార్చి 31 (ప్రజా గొంతుక):



గద్వాల నియోజకవర్గం గద్వాల పట్టణంలోని ఈద్గాదగ్గర రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో బాసు హనుమంతు నాయుడు పాల్గొన్నారు. అనంతరం, ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ,ఈద్ ముబారక్ అంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు ఈద్ – ఉల్ – ఫితర్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులంతా పండగ పర్వదిన వేడుకలను సంతోషంగాజరుపుకోవాలని,పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అన్నారు..అల్లా ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా పాడిపంటలు, సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.. గత కెసిఆర్ ప్రభుత్వంలోని ముస్లిం సోదరులకు ప్రతి గ్రామంలో షాది ఖాన్,దర్గాలకు మరియు ఈద్గా నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోనేష్, మల్దకల్ మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు డి.శేఖర్ నాయుడు,శ్రీరాములు, గంజిపేట రాజు,బీచుపల్లి,కురువ పల్లయ్య,ఎండి.మాజ్, ఆటో ముక్బాల్,ముని మౌర్య,నరసింహులు,గంగాధర్, తిమ్మప్ప,ప్రవీణ్,చిన్న,మైబు,వెంకటేష్,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు,ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక మన దేశం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు.

రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ నేతలు.
ప్రజా గొంతుక న్యూస్//బొనకల్ ప్రతినిధి మంద అశోక్



ప్రపంచంలో మతసామ్రస్యానికి ప్రతీక మన దేశమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు కొనియాడారు. మండలంలో పలు గ్రామాలలో సిపిఐ బోనకల్లు మండల కార్యదర్శి యంగల ఆనందరావుతో కలిసి ఆయన పర్యటించి ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో తొలుత హిందూ మతంలోనే శైవులు, వైష్ణవులు ఉండేవారన్నారు. ఈ మతాల మధ్యనే గొడవలు జరిగాయని తర్వాత కాలంలో పరమత సహనం పాటించాలని నిబంధనలు వచ్చాయన్నారు. తద్వారా శైవులు, వైష్ణవులు కలిసి వీర శైవులు, లింగాయత్తులు ఏర్పడ్డారన్నారు. అందువల్లనే మనకు అనాదికాలంగా పరమత సహనాన్ని పాటించే లక్షణం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. భారతదేశంలో హిందువులతో పాటు ముస్లింలు, క్రిస్టియన్లు, పార్సిలు, బౌద్ధులు, జైనులు ఉన్నారని వారందరూ పరమాత సహనాన్ని పాటించి భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటారనీ ఆయన తెలిపారు. ఈ మధ్యకాలంలో కొంతమంది మత ఛాందసవాదులు విపరీత ధోరణలకు వెళ్తున్నారన్నారు. అది కేవలం ఒక హిందూ మతంలోనే లేదని, అన్ని మతాలలో మా దేవుడు గొప్ప అంటే మా దేవుడు గొప్ప అంటూ గొప్పలకు పోయి మనుషులను సైతం తీసుకునే స్థాయికి దిగజారి పోయారన్నారు. ముస్లింలు కూడా భారతదేశంలో అంతరభాగమేనన్నారు. వక్ బోర్డ్ లో సవరణలు చేసి ముస్లింలు వారి అభ్యున్నతి కోసం వారు దానం చేసిన భూములను వారి వద్ద నుండి లాక్కునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. కమ్యూనిస్టులు ఏ మతానికి, అనుకూలం లేదా వ్యతిరేకం కాదన్నారు. ఏదేని మతంలో ఉన్న మతోన్మాదాన్నీ , మూఢనమ్మకాలను మాత్రం ఖచ్చితంగా వ్యతిరేకిస్తామని ఆయన ఈ సందర్భంగా తేల్చి చెప్పారు. రంజాన్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులను ఆయన అలింగణం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ఆయురారోగ్యాలతో, ఆస్తి ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మౌలానా ,షేక్ మదర్ సాహెబ్, షేక్ అబ్బాస్ మియా, షేక్ మస్తాన్, షేక్ జానీ మియా, షేక్ సుభాని, షేక్ నిజాం, షేక్ ఇమామ్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండగ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ , 31 మార్చి 2025.




పవిత్ర రంజాన్ పండగను పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులందరికీ పాపయ్య పేట. కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసం ఉపవాసం,ప్రార్థన, దానం,సేవా స్ఫూర్తి వంటి అత్యున్నత విలువలకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎస్.కె కాజా పాషా ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలు జరపడం జరిగింది. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా మొగిలి వెంకటరెడ్డి పాల్గొన్నారు. త్యాగం,కరుణ, శాంతి, ప్రేమ,సామరస్యాన్ని చాటే రంజాన్ పండుగను క్రమశిక్షణతో,ప్రశాంతంగా జరుపుకోవాలని ముస్లీంలకు సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముస్లిం సమాజ అభివృద్ధికి కట్టుబడి ఉందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాపయ్యపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్. సొసైటీ డైరెక్టర్ మజ్జిక రాంబాబు. ఉప్పరివీరస్వామి,ఉప్పరి కొమురయ్య, జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు కన్నం సందీప్, ధర్మ తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్,కుండే భద్రయ్య,భూక్య రాజు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అల్లా బోధనలు సమాజానికి ఆదర్శం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-





అల్లా బోధనలు సమాజానికి ఆదర్శమని,అల్లా దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.పట్టణంలో ఈద్గా దగ్గర సోమవారం రంజాన్ సామూహిక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ మాట్లాడుతూ.. రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది, అల్లా దయతో ప్రజాలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని,అల్లా బోధనలు సమాజానికి ఆదర్శమన్నారు. సమాజానికి ఉపయోగపడే అల్లా బోధనలను ప్రతి ఒక్కరు పాటించవలసిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల పండుగలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని,తెలంగాణ రాష్ట్రంలో సర్వమత సామరస్యంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్,పురపాలక చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు,మాజీ ఎంపీపీ రామనాథం,విజయ పాల కేంద్ర కమిటీ చైర్మన్ నర్సయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ గౌరీ శంకర్,పట్టణ అధ్యక్షులు రఘురాం,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వి.ఛత్రు నాయక్,లోక్య నాయక్,లచ్చునాయక్ ఐ.ఎన్.టి.యూ.సి అధ్యక్షులు మహబూబ్ అలీ,రాఘవులు, తిరుపతయ్య గౌడ్,రాజగోపాల్,ఆకుల వెంకటేష్,బాలరాజ్,రాములు నాయక్, రాజగోపాల్,హలరాజు,పవన్ కుమార్ తదితరులు పాల్గొని ఈద్గా వద్ద ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఈద్గా మైదానంలో రంజాన్ ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకుని నెక్కొండ పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక నమాజ్ ప్రార్థన కార్యక్రమంలో వారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ అనేది నిస్వార్థతకు ఉపవాసానికి ఆధ్యాత్మిక నియమనిష్టలకు ప్రాతినిధ్యం వహించే పవిత్రమైన పండుగని మనలో సహనాన్ని పెంపొందించి దయా కరుణలు నింపుతుందిని అన్ని మతాల మధ్య సౌహార్దం, భౌతికాభివృద్ధి కన్నా మానవత్వం ప్రధానమని ఈ పండుగ గుర్తు చేస్తుందన్నారుముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ మీ కుటుంబాల్లో ఆనందంశాంతి ఆయురారోగ్యాలు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారునియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి మతభేదాలు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేరేలా నా కృషి కొనసాగుతుందని అందరి ఆశీర్వాదాలతో ప్రజాసేవ నిరంతరం సాగుతుందని తెలిపారు ముస్లిం పెద్దలను, మతగురువులను కలిసి పరస్పర శుభాకాంక్షలు మార్చుకున్నారుఅనంతరం ముస్లిం సోదరులతో ముచ్చటించివారి అభిప్రాయాలు తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి , నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, నెక్కొండ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ , కొల్లి వెంకట సుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు ఉస్మానియా మస్జిద్ కమిటీ అధ్యక్షులు షేక్ షబ్బీర్, ఎండి అన్వర్ ,తాజ్ హోటల్ సోదరులు షమీం , షఫీక్, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి ,మహ్మద్ ఖలీల్ ,దొడ్డ విజయ్ ,తాళ్లూరి నరసింహస్వామి, పోలిశెట్టి భాను, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కొత్తకొండ గణేష్ ,పేరాల ఉపేందర్ ,పట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, మూసిన శ్రీనివాస్, గుంటుపల్లి ప్రభాకర్ ,రావు ముప్వ వెంకటేశ్వర్ రెడ్డి, వజ్రాల వెంకట్ రెడ్డి, బత్తుల సుబ్బారెడ్డి ,రామారపు రాము, దుర్గాల అశోక్, యాకుబ్ పాష ,ఇబ్రహీం, ఎండి అఫ్జల్, అమీర్, యాకుబ్ పాషా, సలీం, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గిరిజన విద్యార్ధులకు వీరు అందిస్తున్న సహకారం మరువలేనిది

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా






సేవలలో భేష్ జవ్వాది కుటుంబంవనవాసీకి వితరణలో వీరిదే కీలకపాత్రదాతల వితరణకు సార్ధకత చూపండివనవాసీ గౌరవ సలహాదారు బి.వి.ఎస్.ఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లకు చెందిన జవ్వాది కుటుంబం సేవాకార్యక్రమాలలో ముందుంటూ పేదలకు సహకారమందించడం అబినందనీయమని విశ్రాంత ప్రభుత్వ ప్రదానోపాద్యాయులు, వనవాసీ కళ్యాణ పరిషత్ గౌరవ సలహాదారులు బి.వి.ఎస్.ఎల్ నర్సింహారావు అన్నారు. ఉగాది పర్వదినం పుర్కస్కరించుకొని జవ్వాది కుటుంబ సభ్యుడు, హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్న జవ్వాది ప్రశాంత్ అతని స్నేహితులు కడారి ముని యుగందర్, త్రిపురాన నాగరాజు, బొడ్డుచర్ల శ్రీనివాస కార్తీక్, వల్లోజు బాగ్యయ్య, సూరి ఆదిత్య కుమార్ ల సహకారంతో వనవాసీ విద్యార్ధులకు 30 ట్రంకు పెట్టెలను వితరణగా అందచేసారు.ఈ సందర్భంగా వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో బి.వి.ఎస్.ఎల్ మాట్లాడారు.వనవాసీ కళ్యాణ పరిషత్ అనుసరిస్తున్న ధర్మం, సేవాకార్యక్రమాల పట్ల ఆకర్షితులై అనేక వితరణలను అందచేస్తూ సంస్దలో కీలక భూమిక పోషించడం గర్వకారణమని అన్నారు.గిరిజన పేద విద్యార్దులపై అబిమానంతో ఆ కుటుంబం ఇప్పటికే రూ. 30 లక్షల భూమిని వితరణగా అందించడంతో పాటు బియ్యం, పరుపులు,పాదరక్షలు,భోజన ఏర్పాట్లు చేసిన విషయాన్ని గుర్తుచేసారు. ఆదివాసీ మహిళలపై ప్రేమాభిమానాలతో చర్లలో ఎవరూ చేయనివిదంగా 35 మంది గర్భిణి మహిళలకు సీమంతం చేసి వారిని గౌరవించుకున్న తీరు అందించినందనీయని అన్నారు. గోదావరి వరదల సమయంలోనూ వరద బాదిత కుటుంబాలకు రూ. 80 వేల విలువచేసే వంట పాత్రలను అందచేసారన్నారు.అనేక మంది పేద విద్యార్దులకు,క్రీడాకారులకు ఆర్దిక సహాయం అందించిన వీరిని ఆదర్శంగా తీసుకొని మరింతమంది ముందుకు వచ్చి సంస్దకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.ఇటువంటి అనేక మంది దాతల సహకారంతో తెలంగాణా రాష్ట్రంలోని అన్ని వనవాసీ విద్యార్ధి నిలయాల కంటే చర్లలోని వనవాసీ విద్యార్ధి నిలయం స్వయం ప్రతిపత్తితో నడుస్తుందన్నారు. కమిటి సభ్యులు శక్తి సామర్ద్యాల కారణంగానే ఈ ఘణత దక్కించుకుందని ప్రశంసించారు. ప్రభుత్వ ఉపాద్యాయులు, జవ్వాది కుటుంబ సభ్యుడు నరేంద్రబాబు మాట్లాడుతూ విద్యపై తమకు గల మక్కువతో ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.చదువుకొని అభివృద్దిలోకి వస్తే మీకుటుంబాలు ఆర్దికంగా నిలదొక్కుకుంటాయని అన్నారు. ప్రతి విద్యార్ధి చదువుపై దృష్టి సారించి ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వనవాసీ జిల్లా సంఘటనా కార్యదర్శి కోరం సూర్యనారాయణ మాట్లాడుతూ ఆదివాసీలు, విద్యార్దులపై జవ్వాది కుటుంబంకు గల ప్రేమాభిమానాలకు కొదవలేదని అన్నారు. ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాల ద్వారా వీరు ఆదివాసీ విద్యార్దులకు సహకారమందించడం హర్షనీయమన్నారు. వనవాసీ సంస్దకు ప్రభుత్వం నుండి కాని కార్పోరేట్ శక్తుల నుండి కాని నిదులు రావని స్పష్టం చేసారు. సంస్ద దాతల సహకారంతో స్వయం ప్రతిపత్తితో నడుస్తుందన్నారు. పేద విద్యార్దల ఉన్నతికి మరింత మంది దాతలు ముందుకురావాలని పిలుపునిచ్చారు.వనవాసీ చర్ల మండల కార్యదర్శి మల్లాది సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దాతలు అందచేదిన వితరణలను సద్వినియోగ పరుచుకొని ప్రతి ఒక్కరూ శ్రద్దగా చదివి ఉన్నత స్దితికి చేరుకోవాలన్నారు.అప్పుడే దాతల వితరణకు సార్ధకత ఉంటుందన్నారు. విద్యార్దులు ధర్మానుగుణంగా మంచి నడవడికతో ఉంటు ఇటువంటి ఇటువంటి దాతలు సహకరిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జవ్వాది కుటుంబ సభ్యులు జవ్వాది మురళీకృష్ణ,జవ్వాది శ్రీనివాసరావు, పామర్తి కౌషిక్,నిలయ కమిటీ సభ్యులు గోగికార్ రాంలక్ష్మణ్, వేములపల్లి ప్రవీణ్ బాబు, గొంది ప్రసన్న,పోలిన రమాదేవి, పాశికంటి శ్రీదేవి,శివరాజుల కిషోర్, రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గర్శకుర్తిలో ఘనంగా 30వ రోజు మహాభారత ప్రవచనాలు

ప్రజాగొంతుక న్యూస్/కరీంనగర్ రూరల్:



కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో గత 30 రోజులుగా మహా భారత ప్రవచనాలు జరుగుతున్నాయి.గంగాధర మండలం లోనే మేజర్ గ్రామం గర్శకుర్తి.ఈ గ్రామంలోని శివభక్త మార్కండయ దేవాలయం అవరణలో శ్రీనివాస్ గురువు మహా భారత ప్రవచనాలు చెప్పుతున్నారు.పూజ్యశ్రీ చాగంటి కోటేశ్వర రావు ప్రియ శిష్యులు శ్రీనివాస్ గురువు.ఈ మహా భారత ప్రవచనాలు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ప్రతి రోజు జరుగుతున్నవి.ఈ మహా భారత ప్రవచనాలకు గర్శకుర్తి గ్రామ ప్రజలే కాకుండ ఉప్పరమల్యాల,రంగారావు పల్లే, తాడిజెర్రీ,విలాసాగర్ లాంటి తదితర గ్రామాల నుండి భక్తులు వస్తున్నారు.అలాగే ఈ కార్యక్రమాన్ని ప్రతి రోజు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేస్తున్నారు.శ్రీనివాస్ గురువు పంచమ వేదము యైన మహా భారత ప్రవచనాలు చాలా చక్కగా వివరిస్తున్నారు. “తింటే గారేలే తినాలి వింటే మహా భారత ప్రవచనాలే వినాలి” అన్న నానుడిని భక్తులు గుర్తు చేసుకుంటున్నారు.ఆలాగే ఈ పరిసర గ్రామాల్లో అదివారం” సుక్క ముక్క”బందు అనే ప్రచారం బాగా జరుగుతుంది.ఈ మహా భారత ప్రవచనాలకు చిన్న పిల్లల నుండి పండు ముసలి వరకు అందరు పాల్గొంటున్నారు.గర్శకుర్తి పద్మశాలి సేవ సంఘం సభ్యులు.హరే రామ హరే కృష్ణ భక్త మండలి గర్శకుర్తి సభ్యులు కూడ ప్రతి రోజు ఈ మహా భారత ప్రవచనాలో పాల్గొంటున్నారు. ముఖ్యంగా చిందం,పాతింటి ప్రభాకర్,చిందం శ్రీహరి,చిందం శ్రీనివాస్,తదితరుల అద్వర్యంలో మహా భారత ప్రవచనాల కార్యక్రమాలు జరుగుతున్నాయి.

# రంజాన్ పర్వదినం సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ కి నూతన వస్త్రాలు వితరణ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో రంజాన్ పర్వదినం సందర్భంగా మధిర వాస్తవ్యులు సుకుర్ వారి సతీమణి మరియు పిల్లలు ఈరోజు వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికీ నూతన వస్త్రాలు సేమియా పాయసం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి పల్లపోతు ప్రసాదు సాంబిరెడ్డి ఎలమద్ది రాము లింగంపల్లి అప్పారావు శ్రీనివాసచారి లింగంపల్లి శ్రావణ్ కుమార్ పాల్గొని ఉదయం సేమియా పాయసం చేయటం నూతన వస్త్రాలు అలాగే సాయంత్రం వారికి బిర్యానీ తో కూడుకున్న భోజనాన్ని అందించడం చాలా మంచి కార్యక్రమం ఇటువంటి వారికి సేవ చేయటం ద్వారా వారికి మేలు జరుగుతుంది తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి నూతన వస్త్రాలు సేమియా పాయసం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ చేసిన రంజిత్ రెడ్డి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కు భూమి పూజ చేసిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మండలం పెద్ద కొర్పోల్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ భూమి పూజ చేసిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి విగ్రహ దాతలు తమ తండ్రి జ్ఞాపకార్థం ముందుకు వచ్చిన , పోరంల ఏకాంబరం ,రమేష్ లను రంజిత్ రెడ్డి అభినందించారు భారత రాజ్యాంగ కర్త ఒక గొప్ప వ్యక్తి విగ్రహాన్ని నిర్మించడానికి దాతలు ముందుకు వచ్చిన యాకాంబరం రమేష్ ను అభినందించారుఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ , నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు కర్ర చెన్నారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బాదావత్ భీమన్న ,బొడ్డుపల్లి యాదగిరి ,మండే కుమారస్వామి, పడాల రవి, కోరే యాదగిరి, మండే వంశి, బాదావత్ వెంకటేష్ ,కొంగర దినేష్ , తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




మధిర పట్టణంలోని ముస్లిం కాలనీలో గల మైనార్టీ సెల్ నాయకుడు షేక్ గౌసోద్దీన్ నివాసంలో జరిగిన రంజాన్ వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరీ సోదరీమణులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. గౌసోద్దీన్ కుటుంబ సభ్యులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి ఘనంగా స్వాగతం పలికి వారి సాంప్రదాయ దుస్తులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బట్టి విక్రమార్క వెంట వివిధ హెూదాలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు

షేక్ లాల్ మహమ్మద్ ( మాజీ జెడ్పిటిసి. మరియు ఖమ్మం జిల్లా కోఆప్షన్ సభ్యులు.



రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లాల్ మహమ్మద్ మాట్లాడుతూ నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని ఆకాంక్షించారు. మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ ఆధ్యాత్మిక చింతన దాతృత్వం ప్రేమ దయ, సోదర భావం ఐక్యతను పెంపొందిస్తాయి అన్నారు.

# ఘనంగా రంజాన్ పండుగ

ప్రజాగొంతుక( పాపన్నపేట మార్చి 31)




పాపన్నపేట మండల వ్యాప్తంగా రంజాన్ పండుగ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పాపన్నపేటలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసలు ఉన్నామని,చెడుకు దూరంగా ఉంటూ,అల్లాహ్ కు ప్రార్థన చేసామన్నారు. జీవితంలో ఒడిదుడుకులను ఎదుర్కొనేలా ఈ రంజాన్ మాసం ఉపయోగపడుతుందని వారు తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తులని పరిరక్షించాలని అన్నారు. నల్లా బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. భారతదేశంలో ముస్లిం సోదరులు కూడా ఒక భాగమని,రాజకీయ పార్టీలు ఈ విషయం లో తమకు మద్దతు తెలపాలని కోరారు. ఈసందర్భంగా మత గురువు మహమ్మద్ జాఫర్,పాపన్నపేట మాజీ కో ఆప్షన్ సభ్యుడు గౌస్,ముస్లిం సోదరులు హాఫిజ్,నిజామ్,ఖుర్షిద్,,మన్సుర్,షఫీయొద్దీన్,సమీర్,సద్దాం హుస్సేన్ సలావుద్దీన్,చోటు,హైమద్,తాజ్,ఖాజా పాషా, షైక్ హుస్సేన్, అఫ్జాల్,తదితరులు ఉన్నారు.

# ఉగాది పురస్కారాలు నంది అవార్డ్-2025 అందుకున్న కొర్ర కిషన్ నాయక్

ప్రజా గుంతక మార్చి 31 డివిజన్ ప్రతినిధి సిరం దాస్ వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ




విఘ్నేశ్వర ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో 24 క్రాఫ్ట్స్ ఫిలిం ఫెస్టివల్ వారు సత్కారంస.హ. చట్టం రక్షణ సమితి-2005 వ్యవస్థాపకులు %ఠ% రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంపొందించి పరిపాలన వ్యవహారాలలో గోప్యాతను నివారించే ప్రభుత్వ పాలనా విధానాలను ప్రజల ముందు ఉంచేందుకు పౌరులకు కల్పించిన అద్భుత అవకాశమే సమాచార హక్కు చట్టం, సమాచారాన్ని ఇవ్వడం ప్రభుత్వం బాధ్యత అయితే సమాచారాన్ని పొందడం కూడా పౌరుల యొక్క హక్కు అని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి-2005 వ్యవస్థాపక%ఠ%రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం కొత్త తండా కు చెందిన కొర్ర కిషన్ నాయక్ కు శనివారం నాడు హైదరాబాదు నాంపల్లిలోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ లో శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి-2005 వ్యవస్థాపకులు %ఠ% రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ కు 24 క్రాఫ్ట్స్ ఫిలిం ఫెస్టివల్ %ఠ% ఉగాది పురస్కారాలు అవార్డు-2025 ను సొసైటీ ఫౌండర్%ఠ%చైర్మన్ సినిమా యాక్టర్ల చేతులు మీదుగా నంది అవార్డును అందుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజ పరిరక్షణ కోసం సమాజంలోని సామాన్య ప్రజలకు ప్రతి ఒక్కరికి ప్రశ్నించే అధికారం ఉండాలన్న ఆకాంక్షతో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజల కోసం ప్రశ్నిస్తూ ప్రతి ఒక్క ప్రభుత్వ అధికారి ప్రజల కోసమే పని చేయాలని ప్రజల కోసమే చట్టాలు రూపొందించబడ్డాయని అని ప్రజల కోసమే తాను పనిచేస్తున్నాన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సమాచార హక్కు చట్టం పై 10 సంవత్సరాలుగా అవగాహనా కలిపిస్తూ,సోషల్ వర్కర్ గా పనిచేస్తూ నవ శకానికి నాంది పలుకుతూ సరికొత్త ఆలోచనలతో ప్రజల సమస్యల పరిష్కారానికై పాటుపడుతూ కులమతాలకు అతీతంగా రాజు బీద తేడా చూపక నిజాన్ని నిగ్గు తేల్చడానికి ముందుకెళ్తున్నామని అని ఆయన అన్నారు.ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారితనంగా పారదర్శకంగా ఉండాలని పార్లమెంటు ద్వారా సమాచార చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ప్రజాస్వామ్య భారతదేశంలో సమాచారం తెలుసుకునే హక్కు సామాన్యుని రాజ్యాంగబద్ధమైన హక్కుగా పరిగణిస్తున్న సందర్భంలో భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సమాచార హక్కు చట్టంపై ప్రజలు మరింత అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. ఈ అవార్డుతో నాకు మరింత బాధ్యత పెరిగిందని ఈ అవార్డు స్ఫూర్తితోనే మరింత ముందుకెళ్తూ ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తానని ఆయన పేర్కొన్నారు.

# ఎం డి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ తోఫా చీరల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 31




పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఎం డి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా మరియు చీరలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పటాన్‌చెరు లయన్స్ క్లబ్ ఫౌండర్ జైపాల్ ముదిరాజ్ పాల్గొని ఎండిఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ తో కలిసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ రంజాన్ అనేది త్యాగం భక్తి సహనానికి ప్రతీక ఈ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు మా వంతు సహాయం అందించేందుకు గత ఎనిమిది సంవత్సరాలుగా నిర్వహిస్తున్నాము అని పృథ్వీరాజ్ తెలిపారు ఎం డి ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ ప్రజల సేవలో ఉంటుంది అని తెలిపారు అదేవిధంగా మీ మద్దతుతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను అని పేర్కొన్నారు ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు ఈ పవిత్ర మాసం మీకు శాంతి ఆనందం ఆరోగ్యాన్ని అందించాలి అని పృథ్వీరాజ్ కోరారు



# ఈ దుర్గ మైదానంలో వేప మొక్క నాటిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ఈద్గా మైదానంలో రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ముస్లిం సోదరులు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక నమాజ్ ప్రార్థన కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యేముస్లిం సోదరీ సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు తనంతరం గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఈద్గా మైదానం లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా వేప మొక్కను నటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళి కాలుష్యం నివారించడానికి పర్యావరణ పరిరక్షణ కొరకు పాటుపడుతూ కొన్ని సంవత్సరంల నుండి మొక్కలు నాటడం అలవాటు చేసుకొని కార్యాలయలు గుడులు బడులు మొక్కలు నాటడం సమ్మయ్య చేసే సామాజిక సేవా కృషి చాలా గొప్పదని తెలిపారు ప్రభుత్వ పంచరాయి 2 ఎకరాలు భూమి సమ్మయ్య చేసే సేవను గుర్తించిన ఎమ్మెల్యే తప్పకుండా ఇస్తానని హామీ ఇచ్చారు ఎమ్మెల్యే మాధవరెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన వన ప్రేమికుడు నల్గొండ సమ్మయ్య

# బొల్లారం జామా మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 31





బొల్లారం మున్సిపాలిటీ జామా మసీదులో కాంగ్రెస్ నాయకుడు బషీర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస దీక్షను విరమించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రంజాన్ మాసం సహనం శాంతి సోదరభావానికి ప్రతీక ముస్లిం సోదరుల ఉపవాస దీక్షల స్ఫూర్తి మనందరికీ ఆదర్శంగా ఉంటుంది ఈ పవిత్ర మాసంలో అందరికీ శాంతి సంతోషం చేకూరాలని కోరుకుంటున్నాను ఇటువంటి వేడుకలు భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు సామాజిక ఐక్యతను బలపరుస్తాయి అని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ వాకఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపాటి జైపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాదివేడుకల్లోయువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 31




శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు పట్టణంలోని చైతన్య నగర్ హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు భక్తులతో కలిసి ఉగాది పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్న ఆయన విశ్వవసు నామ సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి సంపదలు నింపాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ ఉగాది కొత్త ఆశలు ఉత్తేజం నింపే పర్వదినమని సంప్రదాయాలను పాటిస్తూ సంస్కృతిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు భవిష్యత్తులో యువత ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవలోనూ ముందుండాలని సూచించారు ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాజీ జడ్పీటీసీ జైపాల్ ముదిరాజ్ సత్యనారాయణ ప్రతాప్ గౌడ్ సపన దేవ్ శంకర్ యాదవ్ కార్పొరేటర్ మెట్టు కుమార్ ప్రకాష్ రావు రామచంద్ర రెడ్డి గూడెం మధు విజయ్ తదితర ప్రజాప్రతినిధులు పట్టణ ప్రముఖులు ఆలయ పురోహితులు యువకులు భక్తులు పాల్గొన్నారు

# ముస్లింసోదరులకుశుభాకాంక్షలు తెలియజేసిన వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఈద్గా వద్ద రంజాన్ పండుగ పురస్కరించుకొని ఈద్గా కమిటీ అధ్యక్షుడు బాబా షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నమాజ్ చేశారు.రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలపడానికి చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఈద్గా వద్దకు వెళ్లి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి మరియు గంగారం ఉన్నారు.అలాగే ముస్లిం సోదరులకు అయాన్స్ భార్గవ్ సేవ ట్రస్ట్ తరఫున మజ్జిగ ప్యాకెట్లను సరఫరా చేశారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ

## శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



రామకృష్ణాపూర్ బుధవారం పాత పోలీస్ స్టేషన్ ప్రాంతంలో పట్టణంలోని ముస్లిం సోదరులు రంజాన్ పండుగ పురస్కరించుకుని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేసినారు కులమతాలకతీతంగా అందరూ అలాయి బలాయి తీసుకుంటూ ఆప్యాయంగా పలకరించుకున్నారు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శు భాకాంక్షలు తెలియజేసినారు మైనార్టీ వెల్ఫర్ ఈద్గా కమిటీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ వీరికి స్వాగతం పలికినారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల కోసం నియోజకవర్గంలో కోటి ఆరు లక్షల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందని రానున్న కాలంలో ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామన్నారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్స్ బోర్డు రద్దు కోసం పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పార్లమెంటులో మాట్లాడడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మత పెద్దలు భారీ ఎత్తున పాల్గొన్నారు



# రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపిన

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగంపేట నరేందర్ గౌడ్

ప్రజాగొంతుక (పాపన్నపేట మార్చి 31)

పవిత్ర రంజాన్ పండగను పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులందరికీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగంపేట నరేందర్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు.రంజాన్ మాసం.ఉపవాసం,ప్రార్థన,దానం,సేవా స్ఫూర్తి వంటి అత్యున్నత విలువలకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. త్యాగం,కరుణ,శాంతి,ప్రేమ,సామరస్యాన్ని చాటే రంజాన్ పండుగను క్రమశిక్షణతో,ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన ముస్లీంలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముస్లిం సమాజ అభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

# పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న అర్చన మారుతి కిరణ్ దంపతులు

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా కుల్కచర్ల మండలంలోని ఏకశిలా పుణ్యక్షేత్రం అయిన పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్,రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతీ కిరణ్ బూనేటి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు స్వామి వారిని దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో ఒక రుద్రాక్ష చెట్టును నాటినారు.ఈ సందర్భంగా మారుతి కిరణ్ మాట్లాడుతూ పరిగి నియోజకవర్గ ప్రజలంతా నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలతో,సుఖశాంతుల తో ఉండాలని స్వామివారిని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మహిపాల్ రెడ్డి, కేంద్ర టెలికం అడ్వైజర్ నెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్,బిజెపి సీనియర్ నాయకులు కాటన్ పల్లి అంజలయ్య,జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు,మండల అధ్యక్షులు గుండాల వెంకటేష్,బిజెపి సీనియర్ నాయకులు గాదె మహిపాల్, చంద్రలింగం,నరసింహా రెడ్డి, హనుమంతు,మండల మాజీ అధ్యక్షులు సురేష్, బీజేవైఎం పరికి అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నస్కల్ వెంకటయ్య, మంచంపల్లి నర్సింలు,బిజెపి యువ నాయకులు జైశ్రీరామ్,హరి,సాయి, భూత్ అధ్యక్షులు ఆంజనేయులు, మండల నాయకులు శ్రీశైలం, శ్రీనివాస్,మల్లేష్,కొండ ఆంజనేయులు,ప్రశాంత్,శివ సంపత్,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా బీసీ నాయకులు 9వ షెడ్యూల్లో బిల్లు చేర్చాలని నేడు ఢిల్లీ ప్రయాణం

ప్రజా గొంతుక న్యూస్ ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)




మంచిర్యాల జిల్లా బీసీ జేఏసీ టీమ్ సభ్యులు నేడు ఢిల్లీకి బయలుదేరినారు రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలనే డిమాండ్తో కేంద్ర ప్రభుత్వ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లనున్నారు. ఈ సందర్భంగా, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మరియు కాన్స్టిట్యూషన్ క్లబ్ లో నిరసన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ప్రభుత్వ అధికారులకు వినతిపత్రం సమర్పించన ఈ ప్రతినిధి బృందం, సామాజిక న్యాయం, విద్యా, ఉద్యోగ రంగాల్లో ఓ బి సి ల హక్కులను పరిరక్షించే దిశగా తమ గళాన్ని కేంద్ర ప్రభుత్వానికి వినిపించనుంది. ఢిల్లీకి బయలుదేరిన బృందంలో బీసీ చేసి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి మనోహర్, చెన్నూరు నియోజకవర్గ బీసీ బీసీ జేఏసీ ఇంచార్జ్ ఆడపు గణేష్, పిట్టల రవీందర్, కుమ్మరి వినోద్, నరేష్, బి జాతీయ బిసి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండేల్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

# ఘనంగా వ్యాల్లహరీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాగొంతుక ప్రతినిధి/రామగుండం:



విహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జన్మదిన వేడుకలను రామగుండం నియోజకవర్గం పరిధిలో ఘనంగా నిర్వహించారు.రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకుల,అలాగే ఫౌండేషన్ ఆధ్వర్యంలో, పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.స్థానిక గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో ఫౌండేషన్ సభ్యులు రక్తదానం చేశారు.అలాగే బారాస నాయకుల ఆధ్వర్యంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పళ్ళను పంపిణీ చేశారు.స్థానిక రామగుండంలోని తబిత ఆశ్రమంలో,అలాగే స్థానిక 5 ఇంక్లైన్ లోని అమ్మపరివార్ ఆశ్రమంలో అనాధ పిల్లల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమం తో పాటు అన్నదాన కార్యక్రమంనిర్వహించారు.రామగుండం నియోజకవర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కీర్తిశేషులు అబ్బోజు రాంబాబు కుమారునికి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా కాలేజీ ఫీజు 30000/- రూపాయలను, ఫౌండేషన్ ఆధ్వర్యంలో అబ్బోజు శ్రీరామ్ కి వ్యాల హరీష్ రెడ్డి తల్లిదండ్రుల చేతుల మీదుగా అందించారు.స్థానిక తిలక్ నగర్ కు చెందిన క్యాన్సర్ పేషెంట్ కి వైద్య ఖర్చుల నిమిత్తం 7000/- రూపాయలను అందించారు.అంతే కాకుండా స్థానిక రెండవ డివిజన్ పరిధిలో నివాసముండే మానసిక పరిస్థితి సరిగా లేని యువకుని కుటుంబానికి 50 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందించారు.ఈ సందర్భంగా అబ్బోజు శ్రీరామ్ మాట్లాడుతూ, గడిచిన మూడు సంవత్సరాల కాలంగా ప్రతి సంవత్సరం కాలేజీ ఫీజు 30000 రూపాయలతో వ్యాల్ల హరీష్ రెడ్డి విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా తన చదువును కొనసాగిస్తున్నానని,ఈ సంవత్సరం కూడా ఆయన జన్మదినం సందర్భంగా ఆ మొత్తాన్ని అందించారని,అదేవిధంగా హరీష్ రెడ్డి కి అలాగే వారి తల్లిదండ్రులకు, రామగుండం విహెచ్ఆర్ టీం కి కృతజ్ఞతలు తెలుపుతున్నానని భవిష్యత్తులో తప్పకుండా మంచి ఉద్యోగం సాధించి హరీష్ రెడ్డి కి,ఫౌండేషన్ కు మంచి పేరు తీసుకొస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక బారాస పార్టీ నాయకులు,విహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు,పలు డివిజన్ల ప్రజలు పాల్గొన్నారు.

# రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపిన

పాపన్నపేట మాజీ సర్పంచ్ తిమ్మయ్య గారి గురుమూర్తి గౌడ్

ప్రజాగొంతుక (పాపన్నపేట మార్చి 31)



మండల కేంద్రమైన పాపన్నపేటలో పవిత్ర రంజాన్ పండగను పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులందరికీ బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాపన్నపేట మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్ పాపన్నపేట గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.రంజాన్ మాసం.ఉపవాసం,ప్రార్థన,దానం,సేవా స్ఫూర్తి వంటి అత్యున్నత విలువలకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. త్యాగం,కరుణ,శాంతి,ప్రేమ,సామరస్యాన్ని చాటే రంజాన్ పండుగను క్రమశిక్షణతో,ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన ముస్లీంలకు పిలుపునిచ్చారు

# పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద బోర్ వేయించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 31 :



మెదక్ జిల్లా.శివంపేట మండలం, పెద్ద గొట్టుముక్కల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి ఆలయానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నాపూర్ గొల్ల రవి తన సొంత నిధులతో బోరు వేయించడం జరిగింది.పెద్దమ్మతల్లి కృపతో అత్యధిక నీళ్లు పడటం జరిగింది. గొల్ల రవి కి ముదిరాజ్ సంఘం తరఫున అలాగే గ్రామం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా రంజాన్.. పిల్లలు, పెద్దల ఆత్మీయ ఆలింగనాలు

ప్రజా గొంతుక,చౌడాపూర్:







ముస్లింలు ఎంతో పవిత్రంగా నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు పాటించి జరుపుకునే పండుగ రంజాన్.నెలవంక కనిపించడంతో మొదలయ్యే ఈ పండుగ మార్చి 2న మొదలై,మార్చి 30తో ముగుస్తుంది.అంటే ఇండియాలోని ముస్లింలు మార్చి 31న రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండుగను జరుపుకుంటారు.చంద్రుని క్యాలెండర్ అనుసరించి జరుపుకునే ఈ పండుగ ముందుగా సౌదీ అరేబియాలో జరుగుతుంది.ఆ మరుసటి రోజే ఇండియాలో జరుగుతుంది.చౌడాపూర్ మండల ముస్లిం సోదరులు రంజాన్ పండుగను సోమవారం రోజున ఘనంగా జరుపుకున్నారు.రంజాన్ సందర్భంగా మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ప్రేమ,కరుణ, ఐకమత్యం సందేశాలతో సేవాతత్పరత, ఆధ్యాత్మికత వెల్లివిరిసే ఈద్ ఉల్ ఫితర్ పర్వదినం సందర్భంగా అల్లా కరుణా కటాక్షాలు అందరిపైన ఉండాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదర,సోదరీమణులు భక్తి,శాంతి, సౌభాగ్యంతో జరుపుకోవాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ఆకాంక్షించారు.నెలరోజులపాటు కఠిన ఉపవాస దీక్షలు,ఖురాన్ పఠనం, ప్రార్థనలతో ముగిసిందని,రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు అని మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు అన్నారు.రంజాన్ ఉపవాస దీక్షల ద్వారా పరిఢవిల్లిన క్రమశిక్షణ,సోదర భావం,సహృద్భావం,దైవభక్తి, ఆధ్యాత్మిక చింతన స్ఫూర్తితో ఈద్-ఉల్-ఫితర్ పర్వదిన వేడుకలను కుటుంబ సభ్యులు,బంధు మిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని కుల్కచర్ల మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు తెలిపారు.ప్రేమ,శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీక రంజాన్ అంటూ మండల బిఆర్ ఎస్ నాయకులు మఠం రాజశేఖర్ శుభాకాంక్షలు తెలిపారు.ఇస్లాంపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు అని మండల పత్రిక సోదరులు ఎం డి నసీర్ అన్నారు.చౌడాపూర్ మండల కేంద్రంలో రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.మండల పరిధిలో ని ముస్లింలు వారి వారి స్థానిక ఈద్గాలు,మసీదుల్లో పెద్ద ఎత్తున ప్రత్యేక నమాజులు నిర్వహించారు.అనంతరం పిల్లలు,పెద్దలు ఆత్మీయ ఆలింగనాలు చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటాం

మృతుని కుటంబానికి ఆర్థిక సాయం డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, బ్లాక్ అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం సాల్విడ్ గ్రామానికి చెందిన హనుమయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, బ్లాక్ అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ వెంటనే స్పందించి ఆ కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం ఇద్దరు చొప్పున 10,000 వేలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది.అదేవిధంగా మృతుని కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ నుండి అన్నివేళలా మీ కుటుంబానికి అండగా ఉంటామని మనో ధైర్యం చెప్పి ఓదార్చడంతో పాటు మన స్థానిక పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్,మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,కార్యదర్శి గోపాల్ నాయక్,స్థానిక అధ్యక్షులు హనుమంతు,మాజీ సర్పంచ్ బాలయ్య,డీలర్ లక్ష్మయ్య, మార్కెట్ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి,సీనియర్ నాయకులు లాలు,పి రంపల్లి శ్రీనివాస్,హనుమంతు, శ్రీనివాస్,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికొస్తే ఊరుకునేది లేదు.

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ ప్రజా గొంతుక ప్రతినిధి / హన్మకొండ మార్చి 31 :



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికొస్తే ఊరుకునేది లేదని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు సోమవారం రోజున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసే కార్యక్రమంలో పోలీసులు అడ్డుకున్నారు ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల ను 400 ఎకరాలను వేలం వేసి ఇతర ప్రైవేట్ కార్పొరేటు కంపెనీలకు అప్పచెప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారు విద్యార్థులు మా భూములు మాకు కావాలనీ శాంతియుతంగా ధర్నాలు చేస్తుంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పైన అక్రమంగా లాటి చార్జి చేపిస్తూ వారిని అరెస్టులు చేపిస్తున్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన నడిచేది లేక ప్రైవేట్ కార్పొరేటు పాలన అడుగుతున్నామన్నారు ఒక పక్క రాష్ట్రంలో ప్రైవేట్ యూనివర్సిటీలొచ్చి ప్రభుత్వ యూనివర్సిటీల ను ధ్వంసం చేస్తుంటే ఇప్పుడున్న ప్రభుత్వం ప్రభుత్వ యూనివర్సిటీలను నాశనం చేసే విధంగా ఆలోచన చేస్తుందన్నారు మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ఇబ్బందులు పడుతున్న ప్రజల రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి అన్నారు ప్రభుత్వ యూనివర్సిటీలకు అధిగ నిధులు కేటాయించి వాటిని అభివృద్ధి చేయాలన్నారు ఇలాంటివి చేయకుండా ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన మానుకొని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పి ఆ భూముల జోలికి వెళ్లకుండా ఉండాలన్నారు లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని యూనివర్సిటీలలో జిల్లా కేంద్రాలలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కన్నారావు, రాహుల్, అఖిల్, శీను, రాజ్ కుమార్, కళ్యాణ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పురస్కారం అందుకున్న వెంకటేశ్వర శర్మ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 31 :



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన వేద పండితులు శ్రీ భగలాముఖి శక్తిపీఠ ఉపాసకులు, ఆలయ ప్రధాన పూజారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే ఉగాది విశిష్ట పురస్కారం అందుకున్నారు. రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజ, కమిషనర్ శ్రీధర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నట్లు వెంకటేశ్వర శర్మ తెలిపారు

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



పెద్దపల్లి పట్టణ కేంద్రంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ పండుగను పురస్కరించుకొని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సోమవారం రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని ఆకాంక్షించారు. మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొదిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, డిసిపి కరుణాకర్, ఏసిపి గజ్జి కృష్ణ, మున్సిపల్ అధికారులు, ముస్లిం మత పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# పురాతన బావులను పునరక్షించాలి లేనిపక్షంలో ఆందోళన...

-జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ,


గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 31 (ప్రజా గొంతుక ):




కాంగ్రెస్ పార్టీ గతంలో లింగంబావి, చుక్కమ్మ బావి బావులను సంరక్షించిందని అదే కోవలో నేడు మేము కాపాడుతామని గద్వాల ప్రజలకు హామీ ఇచ్చిన సరితమ్మజోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ కు జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గం ఇంచార్జీ సరితమ్మ మున్సిపల్ మాజీ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ తో కలిసి సరిత తిరుపతయ్య గద్వాల కొత్తబావిపై గత కొన్ని రోజుల నుండి రగడ జరుగుతున్న నేపథ్యంలో నేడు కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేసినారు..కొందరు వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ వ్యక్తులే ప్రమేయం ఉందని బయట ఊహగనాలు వస్తున్న నేపథ్యంలో మా పార్టీ అలాంటి వ్యక్తులను సపోర్ట్ చేయదని గద్వాల అభివృద్దే మా ధ్యేయం అన్నారు. కొత్తబావిని యాదవిధిపరిస్థితికితీసుకువస్తానాని గద్వాల ప్రజలు ఎవరు కూడా అధైర్యపడవద్దని ఆమె భోరోసా ఇచ్చారు. ప్రజల సొమ్ము దుర్వినియోగం అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా కాంగ్రెస్ పార్టీలో ఉపేక్షించే ప్రసక్తి లేదన్నారు..కలెక్టర్ బి.యం.సంతోష్ సానుకూలంగా స్పందిస్తూ రెండు మూడు రోజుల్లో సెలవు దినాలు ముగిసిన వెంటనే పురాతన బావుల సంరక్షణ కల్పిస్తూ ప్రభుత్వ ఆస్థులనుకాపాడుతామన్నారు...ఈ కార్యక్రమంలో గద్వాల పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, డిటిడిసి నర్సింహులు, అల్వాల రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ యాదవ్, పాతపాలెం ఆనంద్ గౌడ్, టిఎస్ఆర్ జగదీష్, డి.ఆర్.శ్రీధర్,కోటేష్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లాఅధ్యక్షుడుఆర్.తిరుమలేష్,దడవాయి నర్సింహులు, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, మోహన్ రావు,బి.ఆర్.ఇమ్మనేయిల్,ధరూర్ రవి,కృష్ణయ్య యాదవ్, బంగి నవీన్,గోవింద్, అయ్యప్ప,రాజు నాయకులు తదితరులు ఉన్నారు.

# హృదయ పూర్వక పెళ్లిరోజు శుభాకాంక్షలు...

పోలీస్ రాజు దంపతులు,గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 31 (ప్రజా గొంతుక):



పోలీస్ రాజు దంపతులకు 28 వసంతాలు పూర్తిచేసుకుని 29వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంలో రాజు దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు.. ఇంకా ముందు ముందు ఇలాంటి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు ఎన్నో మరెన్నో జరుపుకోవాలని, మీ అన్యోన్య దాంపత్యం ఇలాగే వందేళ్లు గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ... ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ మీ కుటుంబం పై ఉండాలని మనస్ఫూర్తిగా ఆయనకున్న అభిమానులు ఘనంగా వివాహ వేడుకలు శుభాకాంక్షలు తెలియజేశారు .

# ఘనంగా రంజాన్ పండుగ.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 31 :



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని ముస్లిం సోదరులు సోమవారం పవిత్ర రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈమాన్, నమాజ్, రోజా, జకాత్, హజ్ అనేవి ఇస్లామతానికి మూల స్తంభాలు లాంటివి .ఈ ఐదు సూత్రాలను రంజాన్ మాసంలో పాటించడం గొప్ప అవకాశంగా ముస్లిం సోదరులు భావిస్తారు .ప్రపంచంలోని ముస్లిం లందరికీ "పవిత్ర ఖురాన్" మార్గదర్శకమైనది.అలాంటి ఖురాన్ ఆవిష్కృతమైన సందర్భమే పవిత్ర రంజాన్ అందుకే ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. రంజాన్ మాసం అంతా ముస్లిం సోదర, సోదరీమణులు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు కఠిన ఉపవాసం ఉంటారు .ఈ మాసంలో ముస్లింసోదర ,సోదరీమణులు బ్రహ్మముహూర్తం కంటేముందే నిద్రలేచి, ఆహారాన్ని స్వీకరిస్తారు. అక్కడి నుంచి సూర్యాస్తమయం వరకు నీరు, ఆహారం, కనీసం నోటిలోని లాలాజలం కూడా మింగకుండా కఠోర ఉపవాస దీక్ష చేపడతారు. వయసు కు సంబంధం లేకుండా చిన్న, పెద్ద ముసలి వారు సైతం భక్తిశ్రద్ధలతో ఈ ఉపవాస దీక్ష లో పాల్గొంటారు. ఈ ఉపవాస దీక్షలు సహారితో ప్రారంభమై ఇఫ్తార్తో ముగుస్తాయి. రంజాన్ పండుగ రోజు ఈద్గా లో ప్రత్యేక నమాజులు చేసిన తర్వాత ముస్లింలు ముస్లిమేతరులు ఒకరినొకరుస్నేహభావంపెంపొందించుకొనుటకు .ఆలింగణం చేసుకొని ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడంజరిగింది.ఈసందర్భంగా.ఖాజీ ముక్తార్ మియా పవిత్ర రంజాన్ పండుగను గూర్చి పై విధంగా భక్తులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలు రాజకీయ నాయకులు ముస్లిం సోదరులతో కలిసి ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు..కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శివంపేట మండల ఎస్సై మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించడం జరిగింది..

# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేసిన మహమ్మద్ షాబుద్దీన్ ఖాన్ పార్టీలకు అతీతంగా జరుపుకునే పండుగ రంజాన్ వేడుక
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో ముస్లిం సోదరులు సోమవారం పవిత్ర రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈమాన్, నమాజ్, రోజా, జకాత్, హజ్ అనేవి ఇస్లామతానికి మూల స్తంభాలు లాంటివి .ఈ ఐదు సూత్రాలను రంజాన్ మాసంలో పాటించడం గొప్ప అవకాశంగా ముస్లిం సోదరులు భావిస్తారు .ప్రపంచంలోని ముస్లిం లందరికీ "పవిత్ర ఖురాన్" మార్గదర్శకమైనది.అలాంటి ఖురాన్ ఆవిష్కృతమైన సందర్భమే పవిత్ర రంజాన్ అందుకే ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. రంజాన్ మాసం అంతా ముస్లిం సోదర, సోదరీమణులు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు కఠిన ఉపవాసం ఉంటారు .ఈ మాసంలో ముస్లింసోదర ,సోదరీమణులు బ్రహ్మముహూర్తం కంటేముందే నిద్రలేచి, ఆహారాన్ని స్వీకరిస్తారు. అక్కడి నుంచి సూర్యాస్తమయం వరకు నీరు, ఆహారం, కనీసం నోటిలోని లాలాజలం కూడా మింగకుండా కఠోర ఉపవాస దీక్ష చేపడతారు. వయసు కు సంబంధం లేకుండా చిన్న, పెద్ద ముసలి వాళ్లుసైతం భక్తి శ్రద్ధలతో ఈ ఉపవాస దీక్ష లో పాల్గొంటారు. ఈ ఉపవాస దీక్షలు సహారితో ప్రారంభమై ఇఫ్తార్తో ముగుస్తాయి. రంజాన్ పండుగ రోజు ఈద్గా లో ప్రత్యేక నమాజులు చేసిన తర్వాత ముస్లింలు ముస్లిమేతరులు ఒకరినొకరుస్నేహభావంపెంపొందించుకొనుటకు ..ఆలింగణం చేసుకొని ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడంజరిగింది.ఈసందర్భంగా.. మహమ్మద్. షాపుద్దీన్ ఖాన్ పవిత్ర రంజాన్ పండుగను గూర్చి పై విధంగా భక్తులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలు రాజకీయ నాయకులు ముస్లిం సోదరులతో కలిసి ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు..

# వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఘనంగా సత్కారం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



సోమవారం రోజున చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ కార్యాలయ భవనంలో వైద్య విద్యను అభ్యసిస్తున్న కాలనీకి చెందిన విద్యార్థులకు ఘనంగా సత్కారం చేయడం జరిగింది.సాధారణ కుటుంబాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులను కాలనీ తరఫున పూలమాలలు శాలువలతో ఘనంగా సత్కరించనైనది. తల్లిదండ్రులు సహచర కాలనీవాసుల మధ్యలో ఇంత గొప్పగా సన్మానం పొందడం తమకు ఎంత గర్వంగా ఉందని విద్యార్థులు భావోద్వేగానికి గురయ్యారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైద్యుడు దేవుడితో సమానం అని సూక్తిని నిజం చేసే విధంగా ఈ వృత్తిని ఎంచుకున్న ప్రతి ఒక్కరు రోగులకు చక్కటి వైద్య సేవలు అందించాలన్నారు సేవా దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు.వైద్య విద్యలో రాణించేందుకు అవసరమైన సలహాలు సూచనలను ఇతర విద్యార్థులకు కూడా అందించాలని తెలిపారు ఇంతగా కష్టపడి విద్యాభ్యాసం చేయించిన తల్లిదండ్రుల కలలను నెరవేర్చి గొప్ప పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. వైద్య సేవలను డబ్బుతో ముడి పెట్టకుండా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆకాంక్షించారు.విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి ముత్యాల హనుమంత రెడ్డి అధ్యక్షతన జరిగిన.ఈ కార్యక్రమంలో విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మండలోజు సుభాష్ చంద్రచారి కోశాధికారి వనం రాజు మాజీ అధ్యక్షుడు అయ్యడాపు ప్రతాప్ రెడ్డి ప్రతినిధులు కొంపల్లి వెంకట్ రెడ్డి ముట్టుకులోజు ప్రభాకర్ చారి వీసం నరసింహారెడ్డి బొడ్డు సంజీవరెడ్డి దాసోజు సంపూర్ణ చారి దేవరకొండ భూపాల్ చారి కట్రగడ్డ శ్రీనివాస్ ముట్టుకులోజు సదానందా చారి కొత్త వెంకటేష్ సురోజు సత్యనారాయణ కొయ్యడం వెంకటేష్ అంబటి శ్రీనివాస్ ఏనుగు సత్తిరెడ్డి బైరు కృష్ణ పోలోజు శ్రీనివాస్ చారి నల్ల పర్వతాలు వీరమల్ల సూర్యనారాయణ కర్నూరి గోపాల్ సామ సత్తిరెడ్డి వలమల్ల పూర్ణచంద్రారావు కం దుకూరి కిషోర్ చెరుకు మల్లేష్ గుర్రం శ్రీహరి దర్శనం నరసింహ ముత్యాల రామ నరసమ్మ వనం మమత పోలోజు శ్రీలత జమల్పురం రుకుంబాయ్ సూ రోజు శోభారాణి బైరు మహేశ్వరి కొత్త పుష్ప దాసోజు దివ్య కందగట్ల జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# .గంగన్ పల్లి గ్రామంలోవిందుకు హాజరైన బండ్ల సాయి సాకేత్ రెడ్డి.

-రంజాన్ మాసం పురస్కరించుకొని,
గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 31 (ప్రజా గొంతుక ):



గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండలం గంగన్ పల్లి గ్రామంలో పవిత్ర రంజాన్ మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ మైనార్టీ నాయకుడు జానీ పాషా ఆహ్వానం మేరకు వారి నివాసంలో విందుకు హాజరైన యువ నాయకుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి యువ నాయకుడి వెంట పి ఏ సి ఎస్ ఛైర్మెన్ సుభాన్, మాజీ జడ్పీటీసీ రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ సర్పంచ్ లు దరూర్ శ్రీనివాస్ రెడ్డి,పాగుంట నవీన్ కుమార్ రెడ్డి, రంగాపురం జయన్న, వెంకటాపురం గోపి, కొండాపురం మాజీ ఎంపీటీసీ నక్క శేఖర్, రాజేష్, చిన్న శేఖర్, దరూర్ మల్లిఖార్జున్ రెడ్డి, ఎంఆర్ఎఫ్ వెంకటేష్,జాంపల్లి సత్యారెడ్డి వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈత మంచిదే కాని ఓ తల్లి కడుపుకోత మంచిది కాదు దేశి సాయి పటేల్ పట్టణ యువజన కాంగ్రెస్ కార్యదర్శి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



వేసవి కాలం కావడంతో పట్టణంలో విద్యార్థులు యువకులు పొలాల వెంట, బావుల వెంట తిరిగి కాలక్షేపం సాగిస్తున్నారని బావులలో చెరువులలో స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి మునిగి తమ కుటుంబాలకు తీరని శోకం కలిపిస్తున్నారని నర్సంపేట జాతీయ కాంగ్రెస్ (ఐ) యువజన కార్యదర్శి దేశి సాయికిరణ్ పటేల్ అన్నారు. ఎండ వేడిమికి ఉక్కపోత ఉండడంతో ఎక్కడైనా చెరువులలో,బావులలో, కాలువలలో ఈతకు వెళ్లి సేద తీరుతుంటారని ఈతలు అజాగ్రత్త వలన విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని తల్లిదండ్రులు కడుపుకోత మిగులుస్తున్నారని ఇలాంటి విషాద సంఘటనలు జరగకుండా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని ఈత వచ్చిన వారి వెంట తీసుకెళ్లాలి ఈతల నేర్పించాలని ఎండ వేడిమికి తట్టుకోలేక చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ వేసవిలో ఈతలకు వెళ్లి మృత్యువాత పడుతున్నానని ఇలాంటి సంఘటనలు వలన తల్లిదండ్రులకు గర్భశోకం మిగులుతుందని సంఘటన జరగకుండా పునరావృతం కాకుండా ఉండాలంటే తగు జాగ్రత్తలు అవసరం అని దేశి సాయికిరణ్ పటేల్ అన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్






చౌటుప్పల్ మండల కేంద్రంలోని ముస్లిం సోదరులు సోమవారం పవిత్ర రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈమాన్, నమాజ్, రోజా, జకాత్, హజ్ అనేవి ఇస్లామతానికి మూల స్తంభాలు లాంటివి .ఈ ఐదు సూత్రాలను రంజాన్ మాసంలో పాటించడం గొప్ప అవకాశంగా ముస్లిం సోదరులు భావిస్తారు .ప్రపంచంలోని ముస్లిం లందరికీ "పవిత్ర ఖురాన్" మార్గదర్శకమైనది.అలాంటి ఖురాన్ ఆవిష్కృతమైన సందర్భమే పవిత్ర రంజాన్ అందుకే ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. రంజాన్ మాసం అంతా ముస్లిం సోదర, సోదరీమణులు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు కఠిన ఉపవాసం ఉంటారు ఈ మాసంలో ముస్లింసోదర ,సోదరీమణులు బ్రహ్మముహూర్తం కంటేముందే నిద్రలేచి,ఆహారాన్ని స్వీకరిస్తారు.అక్కడి నుంచి సూర్యాస్తమయం వరకు నీరు, ఆహారం, కనీసం నోటిలోని లాలాజలం కూడా మింగకుండా కఠోర ఉపవాస దీక్ష చేపడతారు.వయసు కు సంబంధం లేకుండా చిన్న, పెద్ద ముసలి వారు సైతం భక్తి శ్రద్ధలతో ఈ ఉపవాస దీక్ష లో పాల్గొంటారు.ఈ ఉపవాస దీక్షలు సహారితో ప్రారంభమై ఇఫ్తార్తో ముగుస్తాయి.రంజాన్ పండుగ రోజు ఈద్గా లో ప్రత్యేక నమాజులు చేసిన తర్వాత ముస్లింలు ముస్లిమేతరులు ఒకరినొకరు స్నేహభావం పెంపొందించుకొనుటకు ఆలింగణం చేసుకొని ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది.ఈసందర్భంగామత పెద్దలు పవిత్ర రంజాన్ పండుగను గూర్చి పై విధంగా భక్తులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలు రాజకీయ నాయకులు ముస్లిం సోదరులతో కలిసి ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి డైరెక్టర్ గంగారాం కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ ఇమామ్ సాబ్ కమ్రుద్దీన్ ఈద్గా కమిటీ అధ్యక్షులు బాబా షరీఫ్ షాది ఖానా మాజీ చైర్మన్ ఎండి ఖలీల్ ఎస్ కే జానీ బాబా ఎస్డి చోటే బాబా ఎస్డి ఖలీల్ ఎండి బాబా ఎండి గౌస్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు

# బండ రామేశ్వర్ పల్లి లో మంగళవారం రోజున రక్తదాన శిబిరం..

ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..
కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలంలోని బండ రామేశ్వర్ పల్లె లో రక్తదాన శిబిరాన్ని కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్(ఐవి ఎఫ్),ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ బాశెట్టి మీనా నాగరాజు సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్,జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు పేర్కొనడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు,జమీల్ హైమాద్ లు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో వేసవికాలం కావడం వలన రక్త నిల్వలు తగ్గిపోవడం జరిగిందని దూర ప్రాంతాల నుండి వచ్చిన రోగులకు రక్తం దొరకకపోవడంతో నిజామాబాద్ ఇతర ప్రాంతాలకు వెళ్లి తీసుకుని వచ్చే పరిస్థితి నెలకొని ఉందని అన్నారు.ప్రభుత్వ రక్తనిధి కేంద్రంలో రక్త నిల్వలు ఉన్నట్లయితే వాటిని ఉచితంగానే చికిత్స నిమిత్తం వచ్చిన రోగులు పొందవచ్చునని అన్నారు,ఈ రక్తదాన శిబిరానికి యువత ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు గంప ప్రసాద్,వెంకటరమణ,ఎర్రం చంద్రశేఖర్ లు పాల్గొనడం జరిగింది.




# ఆఫ్ లైన్ లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించాలి...

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించిన డిప్యూటీ సీఎం
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం







ఆఫ్ లైన్ లో కూడా రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లాల కలెక్టర్లతో రాజీవ్ యువ వికాసం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఎస్ శాంతి కుమారితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం క్రింద సర్వర్ పని చేయని పక్షంలో ఆఫ్ లైన్ దరఖాస్తులు స్వీకరించి ఎంపిడిఓ, తహసిల్దార్ కార్యాలయంలో ఆన్ లైన్ దరఖాస్తు నమోదు చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ పథకం మానిటరింగ్ కోసం ప్రత్యేకంగా ఒక ఐఏఎస్ అధికారి ప్రత్యేకంగా నియమించాలని డిప్యూటీ సీఎం సీఎస్ కు సూచించారు. ఎస్సి, ఎస్టీ ,బీసి, మైనార్టీ దరఖాస్తులు పరిశీలించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 2018 లో ఎస్సి, ఎస్టి కార్పోరేషన్ క్రింద దరఖాస్తు చేసుకున్న కొందరికి యూనిట్ మంజూరైనప్పటికి సబ్సిడి విడుదల కాలేదని తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకొని సబ్సిడీ మంజూరు కాని దరఖాస్తులను తిరస్కరించి వారు నేడు మరో సారి దరఖాస్తు చేసుకునే విధంగా అవకాశం కల్పించామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో పాత దరఖాస్తుల స్వీకరణకు చేపట్టిన చర్యలను డిప్యూటీ సీఎం కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా బీసి అభివృద్ధి రంగా రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ రవి కుమార్ బవినోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకలలో జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్

ప్రార్థనల అనంతరం అలైబలైలతో శుభాకాంక్షలు- పెద్దపులి నాగారం గ్రామంలో రంజాన్ వేడుకలలో పాల్గొన్న శ్రీకాంత్
పార్టీలకు అతీతంగా జరుపుకునే పండుగ రంజాన్ వేడుక ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో ముస్లిం సోదరులు సోమవారం పవిత్ర రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈమాన్, నమాజ్, రోజా, జకాత్, హజ్ అనేవి ఇస్లామతానికి మూల స్తంభాలు లాంటివి .ఈ ఐదు సూత్రాలను రంజాన్ మాసంలో పాటించడం గొప్ప అవకాశంగా ముస్లిం సోదరులు భావిస్తారు .ప్రపంచంలోని ముస్లిం లందరికీ "పవిత్ర ఖురాన్" మార్గదర్శకమైనది.అలాంటి ఖురాన్ ఆవిష్కృతమైన సందర్భమే పవిత్ర రంజాన్ అందుకే ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. రంజాన్ మాసం అంతా ముస్లిం సోదర, సోదరీమణులు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు కఠిన ఉపవాసం ఉంటారు .ఈ మాసంలో ముస్లింసోదర ,సోదరీమణులు బ్రహ్మముహూర్తం కంటేముందే నిద్రలేచి, ఆహారాన్ని స్వీకరిస్తారు. అక్కడి నుంచి సూర్యాస్తమయం వరకు నీరు, ఆహారం, కనీసం నోటిలోని లాలాజలం కూడా మింగకుండా కఠోర ఉపవాస దీక్ష చేపడతారు. వయసు కు సంబంధం లేకుండా చిన్న, పెద్ద ముసలి వాళ్లుసైతం భక్తి శ్రద్ధలతో ఈ ఉపవాస దీక్ష లో పాల్గొంటారు. ఈ ఉపవాస దీక్షలు సహారితో ప్రారంభమై ఇఫ్తార్తో ముగుస్తాయి. రంజాన్ పండుగ రోజు ఈద్గా లో ప్రత్యేక నమాజులు చేసిన తర్వాత ముస్లింలు ముస్లిమేతరులు ఒకరినొకరుస్నేహభావంపెంపొందించుకొనుటకు ..ఆలింగణం చేసుకొని ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడంజరిగింది.ఈసందర్భంగా.. మహమ్మద్. షాపుద్దీన్ ఖాన్ పవిత్ర రంజాన్ పండుగను గూర్చి పై విధంగా భక్తులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలు రాజకీయ నాయకులు ముస్లిం సోదరులతో కలిసి ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు..

# రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మర్రిగూడ

## తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దోమల వెంకన్న:



ప్రజా గొంతుక న్యూస్/ మార్చ్ 31 /(ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):ఉగాది, రంజాన్ పవిత్ర పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులందరికీ తెలుగుదేశం పార్టీ నాయకులు దోమల వెంకన్న రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం ఉపవాసం ప్రార్థన సేవా స్ఫూర్తి, వంటి అత్యున్నత విలువలకు ప్రతి క గా నిలుస్తుందని అన్నారు. ఈద్ బిఉల్ బి పితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా ఆదుకోవాలని ఆకాంక్షించారు. ఈ మాసంలో ముస్లిం సోదర, సోదరీమణులు బ్రహ్మ ముహూర్తం కంటే ముందు నిద్రలేచి ఆహారాన్ని ,స్వీకరిస్తారు. అక్కడ నుంచి సూర్యాస్తమయం వరకు నీరు, ఆహారం, నోటిలోని,లాలాజలం, కూడా మింగకుండా ,కటోర ఉపవాస దీక్ష చేపడతారని ఆయన తెలిపారు.

# అన్ని మత గ్రంథాల సారాంశం ఒక్కటే..!

పెద్దపులి నాగారం గ్రామంలో ఈద్గా వద్ద ఘనంగా రంజాన్ ప్రార్థనలు

ప్రార్థనల అనంతరం అలైబలైలతో శుభాకాంక్షలు



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో పెద్దపులి నాగారం గ్రామంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం పెద్ద ఎత్తున ఈద్గా వద్ద ప్రార్థనలు జరిగాయి. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అలైబలై చేసుకున్నారు. అన్ని మత గ్రంథాల సారాంశం, వాటి ధర్మాలు ఒకటేనని తెలిపారు. రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఉపవాస దీక్షల కారణంగా ఎంతో మహత్యం ఉంటుందని వాటి వల్ల మానవాళి ప్రశాంతమైన జీవనం కొనసాగిస్తారని పేర్కొన్నారు. పేదలను ఆదుకోవడం, దాన ధర్మాలు చేయడం ఈ మాసం ప్రత్యేకత ఈ యొక్క కార్యక్రమంలో చిన్నారులు, పెద్దలు, మత పెద్దలు మహమ్మద్ ఇబ్రహీం ఖాన్, మహమ్మద్ బిస్మిల్లా ఖాన్, కమల్ ఖాన్, ఇబ్రహీం ఖాన్, ఉస్మాన్ ఖాన్, అఫ్జల్ ఖాన్, బిస్మిల్లా ఖాన్, యూసుఫ్ ఖాన్, లతీఫ్ ఖాన్, గౌస్ ఖాన్, షేక్ చాంద్, నయీమ్ ఖాన్, అంజత్ ఖాన్, అఫ్రోజ్ ఖాన్, గని ఖాన్, రైమత్ ఖాన్, షాబుద్దీన్ ఖాన్, కమల్ ఖాన్, అన్వర్ ఖాన్, ముక్తార్ ఖాన్, ఎజాస్ ఖాన్, ఆజం ఖాన్, అక్బర్ ఖాన్, హా మద్ ఖాన్, సాబెర్ ఖాన్, నసీర్ ఖాన్, జాబేర్ ఖాన్, తాహెర్ ఖాన్, ఫిరోజ్ ఖాన్,ఫరీద్ ఖాన్,తయ్యాబ్ ఖాన్,శాకేర్ ఖాన్,బాబర్ ఖాన్, జహంగీర్ఉద్దీన్,సద్దాం ఉద్దీన్,యునుస్ ఉద్దీన్, ఆసిఫ్,సాథక్,హమీద్,రహీంఖాన్, జావిద్ ఖాన్,ఖాజాఖాన్,అరిఫ్,జహీర్, షాబాజ్ ఖాన్,పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# గ్రామీణ కళలను ప్రదర్శించిన కళాకారులు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని గ్రామ కచ్చిరు వద్ద విశ్వావసు ఉగాది రోజున గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి దశమ వార్షికోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమములో శ్రీ లక్ష్మీ నారాయణ యక్షగాన బృందం వెంకిర్యాల వారిచే శ్రీ రేణుక ఎల్లమ్మ చరిత్ర యక్షగాన ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తూ అత్యద్భుతంగా తెల్లవారులు సుమారు 10 గంటలు నిర్విరామంగా ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అంతకుముందు శ్రీ మార్కండేయ బాల భక్త సమాజం కోయ్యలగూడెం వారిచే భజన కార్యక్రమం జాహ్నవి రెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులచే కూచిపూడి నృత్య కళ ప్రదర్శన శేఖర్ కళాబృందం అలివేల వారిచే జముడికే ప్రదర్శన చేయడం జరిగింది. అనంతరం పలువురు ప్రముఖ యక్షగాన కళాకారులను సమితి తరపున సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డీ రాజు సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి సైదులు గౌడ్ అధ్యక్షులు గ్యార కిష్టయ్య సమితి ప్రతినిధులు ఎరుకల మల్లేశం గౌడ్ పోలోజు శ్రీధర్ బాబు దొడ్డి రాములు బడుగు శ్రీరాములు బడుగు బాలరాజు పుర ప్రముఖులు చిక్కా నరసింహ బొంగు జంగయ్య గౌడ్ ఉబ్బు వెంకటయ్య డాక్టర్ శ్వేతా ప్రియాంక సుధీర్ డాక్టర్ రామదాసు బొబ్బిళ్ళ మురళి బడుగు లక్ష్మయ్య గోశిక స్వామి ముత్యాల భూపాల్ రెడ్డి వీసం చెందారెడ్డి రత్నం నరసింహారెడ్డి గోష్క బిక్షపతి కొండూరు వెంకన్న బొబ్బిళ్ళ శ్రీరాములు ఉప్పల కృష్ణ గుప్త సూరి నరసింహ గౌడ్ చింతకింది అంజయ్య గౌడ్ రావుల స్వామి కచర కుంట్ల రామిరెడ్డి పాశం రామరాజు పోలోజు రాజు బొడిగ ప్రభాకర్ ఘోష్కర్ రాజేందర్ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మల్కాపూర్ గ్రామంలో సిసి రోడ్ పనులు ప్రారంభం

గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతు ప్రజాగొంతుక,చౌడాపూర్:



సోమవారం రోజున మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామం లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతు,ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ లో 5 లక్షల సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతు మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.గ్రామాభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ముఖ్య లక్ష్యం.ప్రతి పల్లెకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించడానికి కృషి చేస్తున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు.ఈ కార్యక్రమం లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సర్వ మానవ సమానత్వానికి ప్రతీక రంజాన్ పండుగ

## బిఆర్ఎస్ నాయకులు షేక్ జహంగీర్.

ప్రజా గొంతుకల్ న్యూస్ మార్చ్ 31 కొండమల్లేపల్లి.నెలరోజుల భక్తిశ్రద్ధలతో కఠోర ఉపవాస దీక్షల అనంతరం కొండమల్లేపల్లి మండలం గుమ్మడవల్లి గ్రామంలో ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు ప్రశాంతంగా ముగిసాయి.ఈ సందర్భంగా గుమ్మడవల్లి పోస్ట్ మాస్టర్ షేక్ జహంగీర్ మాట్లాడుతూ, రంజాన్ ఉపవాస దీక్షలు మనలో క్రమశిక్షణ దాతృత్వం ఐక్యతను పెంపొందిస్తాయని, అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రేమ శాంతి సామరస్యంతో ఈ పండుగను కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలని కోరారు. పవిత్ర ఖురాన్ బోధించిన జకాత్ ఫిత్రా వంటి విలువైన సేవ నియమాలను పాటిస్తూ దానధర్మాలు చేస్తూ పేదల ఆకలి తీర్చే పండుగ రంజాన్ అని, గంగా జమున తహజీబ్ లా తెలంగాణలో అన్ని మతాల వాళ్ళు కలిసిమెలిసి జీవించాలని కోరారు.. నమాజ్ వేడుకల సందర్భంగా పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకలో గుమ్మడవల్లి మత పెద్దలు సదర్ మస్కుర్ లాల్ మహమ్మద్. మౌజాం మహబూబ్ సాబ్. జానీ మియా..మోహినూద్దీన్, సులేమాన్.. అబ్దుల్,,నజీర్, హస్సేన్, హుస్సేన్.అలావుద్దీన్, తయ్యాబ్.షబ్బీర్. యూసఫ్, మహబూబ్.. అక్బర్..పాషా భాయ్.. రసూల్.. వలి. జహంగీర్, షబ్బీర్.. తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలలో చైతన్యం రావాలిప్రభుత్వాన్ని ప్రశ్నించాలి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల సందర్భంగా అనేక హామీల తో అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 450 రోజులు గడిచింది.ఇచ్చిన హామీలను 6 గ్యారంటీలు 420 హామీలు నెరవేర్చనందున చౌటుప్పల్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోఈ రోజు నేలపట్ల, మరియు రెడ్డి బావి గ్రామాలలో ప్రజలలో చైతన్యం రావడం కొరకు మహిళలకు మహాలక్ష్మి పథకం2500, వృద్ధాప్య పింఛన్లు చేయూత 4000, విద్యార్థినులకు స్కూటీలు, రైతు భరోసా పథకాల పై దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించడం జరిగింది. ఈ దరఖాస్తు లను మండల రెవెన్యూ అధికారులకు, ఆర్డిఓ మరియు జిల్లా కలెక్టర్ కి అందించడం జరుగుతుంది. ఈ పథకాలు అమలు చేసే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుంది.ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం వలన ప్రజల నుండి మంచి స్పందన రావడం జరిగింది. చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం జిల్లా కౌన్సిల్ మెంబర్ చినకాని మల్లేశం ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రాధారం సత్తయ్య గారు బిజెపి సీనియర్ నాయకులు శగ చంద్రశేఖర్ రెడ్డి ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కట్ట కృష్ణ సింగిల్ విండో డైరెక్టర్ బాతరాజ్ సాయిల్ పంతంగి మాజీ సర్పంచ్ పాదరాజు సత్యనారాయణ భారతీయ జనతా పార్టీ నేలపట్ల నాయకులు కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పబ్బతి శేఖర్ కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు పబ్బు కుమార్ గౌడ్ బీజేవైఎం మండల అధ్యక్షులు పబ్బు వంశీ గౌడ్ ఓబిసి మోర్చా మండల ఉపాధ్యక్షుడు బుట్టి శ్రీనివాస్ నాలుగవ బూత్ అధ్యక్షులు చౌట సంపత్ 5వ బూత్ అధ్యక్షులు చౌట శివకుమార్ నాయకులు ఒగ్గు కుమారా చిన్నం బాలరాజు కనకాచారి చిన్నం రమేష్ పాలమాకుల సాయి మద్దోజు శివ పోతవోని అశోక్ బుట్టి లింగస్వామి చౌట శ్రీనివాస్బూత్ అధ్యక్షులు నందగిరి వెంకటేష్ దూడల బిక్షం శాగ చంద్రశేఖర్ రెడ్డి చినుకుని మల్లేశం కట్ట కృష్ణ బాతరాజు సాయిలు బాతరాజు సత్యం దిండు భాస్కర్ నందగిరి రమేష్ గుండ్లపల్లి రాంప్రసాద్ శ్రావణ్ కుమార్ నూకల సాయి కిరణ్ నరసింహ భాస్కర్ నరసింహ కార్తీక్ మనోజ్ సాయి తేజ్ నాని శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు



# క్రీడాకారులకు క్రికెట్ కిట్టు అందజేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి పొనకల్ గ్రామంలో ఉన్న క్రీడా మైదానంలో యువకులు క్రికెట్ ఆడుకోవడానికి సరైన కిట్ లేనందువల్ల అడగగానే ముందుకు వచ్చి దుగ్గొండి మండల యువకులను క్రీడలలో రాణించాలని క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా క్రికెట్ కిట్ అందజేశారుశ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ క్రీడల వల్ల యువకులు మానసిక ఉల్లాసం మరియు శరీర దారుఢ్యం పెంపొందించుకుందానికి అవకాశం ఉంటుంది యుక్త వయసులో యువకులకు అన్ని విధాలక్రీడలు చాలా అవసరం అని ఉన్నారుఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు వర్కింగ్ ప్రెసిడెంట్ ఓలిగే నర్సింగరావు క్లస్టర్ ఇంచార్జ్ మట్టరాజు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాదాసి సాంబయ్య నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ బొమ్మినేని భరత్ రెడ్డి వర్కింగ్ అధ్యక్షులు ద్యాగం శివాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొత్తకొండ రవివర్మ యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుకిన నాగరాజు మండల యూత్ నాయకులు బండారి ప్రకాష్ మట్ట స్వామి కొలుగూరి సుమంత్ మంద అనిల్ ఇజ్జగిరి నరేష్ బోయిని రంజిత్ గైకోటి నాగరాజు భూక్య గోపి మరియు క్రీడాకారులు ఊకంటి అన్వేష్ నర్రాసందీప్ మాదాసి వసంత్ కుమార్ జటబోయిన పవన్ మడిపల్లి సందీప్ మునుకుంట్ల నాగరాజు కీసర శ్రీకాంత్ బోళ్ల వంశీ సింగరబోయిన శివ పిల్లల మణికంఠ బోళ్ల ప్రశాంత్ ఇజగిరి నవీన్ మడిపల్లి రేవంత్ బొల్ల వరుణ్ హంస ప్రసాద్ ఇజ్జగిరి నవీన్ మట్ట మధు కాసుల మణికంఠ మునుకుంట్ల గణేష్ గోగుల వినోద్ మాదాసి నాగరాజు పాల్గొన్నారు



# హిమాన్ నగర్లో ఘనంగా మల్లన్న జాతర

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి మార్చి 31,మల్లన్న జాతరలో ఘనంగా పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్,పటాన్‌చెరు నియోజకవర్గం జిన్నారం మండలంలోని హిమాన్‌నగర్ మల్లన్న జాతర మరియు మాదారం మల్లన్న జాతరలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు కోలన్ బల్ రెడ్డి , కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.ఈ వేడుకల్లో పటాన్‌చెరు బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ , కోలన్ బల్ రెడ్డి , మెట్టు కుమార్ యాదవ్ పాల్గొనడంతో ఆలయ నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. స్థానిక భక్తులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై జాతరను భక్తిశ్రద్ధలతో జరిపించారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి , శివరాజ్ , జనార్దన్ , ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్, కృష్ణ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, అదిరామకృష్ణ, పరమేష్ రెడ్డి, శాంతవర్మ రెడ్డి, నారాయణ, మహేష్ యాదవ్, గొల్ల కృష్ణ, గణేష్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ జాతర సందర్భంగా భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు చేయడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఎంతో వైభవంగా నిర్వహించబడింది.



## ఏప్రిల్ 12వ తారీఖున జరిగే అంబేద్కర్ ఆలోచన పండుగను...ర్యాలీ, సభను విజయవంతం చేయండి,

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 31 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ ఆలోచన పండుగ కరపత్రాలు ఆవిష్కరణఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలో 12 వ తారీఖున ఉదయం 10 గంటలకు గద్వాల జిల్లా కేంద్రంలో జరిగే అంబేద్కర్ ఆలోచన పండుగ ర్యాలీ, సభను విజయవంతం చేయాలని అయిజ మండల కేంద్రంలో కార్యక్రమానికి సంబంధించికరపత్రాలుఆవిష్కరించడం జరిగింది.అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడానికి అంబేద్కర్ ఆలోచన విధానం ఆశయాలను తెలుసుకోవడానికి రావాలని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలిరావాలని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ జిల్లా అధ్యక్షులు నాగర్ దొడ్డి వెంకట్ రాములు, జిల్లా గ్రంథాలయ చైర్మన్నిలీశ్రీనివాసులు , ఎస్పీ.హన్మంతు,ఆంజనేయులు,జిల్లా నాయకులు మోహన్ రాజ్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్,జిల్లా యువ నాయకులు బల్గేర ప్రతాప్,, గట్టు మండల అధ్యక్షుడు బల్గేర మోజేష్, గద్వాల్ మండల అధ్యక్షుడు పూడూరు మహేష్,ఆరోగ్య శ్రీ తాయన్న , ఉపాధ్యక్షుడు దేవన్న, రాజు, తిమోతి, తదితరులు పాల్గొని కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి విజయవంతం చేయాలని అన్నారు.



# మైనార్టీలకు తాగు నీరు అందజేత

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల ముస్లీం ల పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా స్థానిక అల్లమాయ్య గుట్ట ప్రాంతంలో గల ఈద్గ వద్ద ప్రార్థనలు చేపట్టిన మైనార్టీ సోదరులకు ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో తమ గురువు స్వర్గీయ అల్లె సంగయ్య జ్ఞాపకార్థం తాగు నీటిని అందజేశారు. ఇట్టి శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనీల్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమం కటుకం మహాదేవ్, దగ్గుల నర్సయ్య, కటుకం ప్రసాద్, నామాల రాకేష్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# కోళ్ల పడకల్ హైస్కూల్ ఆవరణంలో విద్యుత్ లైట్ల ప్రకాశం

– కెఎల్ఆర్ కి ధన్యవాదాలు తెలియజేసిన చేసిన పాఠశాల విద్యార్థులు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామంలోని హైస్కూల్ ఆవరణలో విద్యార్థులకు మెరుగైన వాతావరణాన్ని అందించేందుకు క్రిచ్చన్న లక్ష్మారెడ్డి సహాయంతో మరియు ప్రభుత్వ సహకారంతో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ లైట్ల ప్రారంభంతో హైస్కూల్ పరిసరాలు మరింత ప్రకాశవంతమయ్యాయి.విద్యుత్ లైట్ల ఏర్పాటు వల్ల రాత్రి వేళల్లో భద్రత పెరగడమే కాకుండా,విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం కలుగుతుందని విద్యార్థులు తెలియజేశారు.ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని గ్రామ అభివృద్ధికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ,భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే విధంగా కృషి చేస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.



# ఇంటి పన్ను లో అయిజ మున్సిపాలిటీ రాష్ట్రం లోనే నాలుగో స్థానం.

-15 ఆర్థిక సంఘం నిధులకు అర్హత సాధించిన అయిజ మునిసిపాలిటీ,

-ఆర్ ఐ ఆర్వో అందరూ బిల్ కలెక్టర్లు మరియు వార్డు ఆఫీసర్లకు అభినందనలు,

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చ్ 31 (ప్రజా గొంతుక):జోగుళ్లాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం 2024-25 ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్ను వసూలు లో రాష్ట్రంలో నాలుగో స్థానం సాధించామని మునిసిపల్ కమిషనర్ శ్రీ సిహెచ్ .సైదులు తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పురపాలక సంఘం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు ఎన్నడు లేనంతగా ఈ సంవత్సరం ఆస్తి పన్నులు 95% శాతం వసూలు చేశామని తెలిపారు.మొత్తంగా(1.82 కోట్లు) ఒక కోటి ఎనబై రెండు లక్షల రూపాయల డిమాండ్ ఉండగా(1.62 కోట్లు) ఒక కోటి అరవై రెండు లక్షల రూపాయలు వసూలు చేయడం జరిగిందని ఇదే మన అయిజ మునిసిపాలిటీ అత్యధిక వసూళ్లు సాధించిన సంవత్సరం ఇదే అని తెలిపారు.ప్రతి సంవత్సరం పేరుకుపోయిన బకాయితో వసూళ్ల శాతంలోవెనుకబడిఉండేవాళ్ళమని,పోయిన సంవత్సరం ఈ సంవత్సరం బకాయిదారులపై ఎక్కువ దృష్టి సారించి వసూళ్లు చేయడం జరిగిందని, అందుకే ఈ సంవత్సరం ముందంజలో ఉన్నామని తెలిపారు. దీనితో వచ్చే సంవత్సరం ఇంకా సులభంగా వసూళ్లు చేయడం సాధ్యమవుతుందని తెలిపారు.కార్యాలయంలో పనిచేసే ప్రతిఒక్క బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు ముఖ్యంగా ఆర్ ఐ విజయ్ ఆర్వో లక్ష్మన్న తమ శక్తివంచన లేకుండా వసూలు చేశారని కొనియాడారు.పన్నులు సకాలంలో చెల్లించి ఇంత శాతం వసూలుకు సహకరించిన పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో మునిసిపల్ సీనియర్ అసిస్టెంట్ ఆర్వో శ్రీ.లక్ష్మన్న , ఆర్ఐ శ్రీ.విజయ్ , వార్డు ఆఫీసర్లు భరత్ , రామకృష్ణ బిల్ కలెక్టర్లు శ్రీ.అజ్మీర్ ఖాజా ,శ్రీ.ఆడివన్న,శ్రీ.మహేంద్ర నాథ్,శ్రీ.నరేష్, శ్రీ.నాగరాజు, శ్రీ.ఆంజనేయులు, శ్రీ.వీరేష్,శ్రీ.రాకేష్లు తదితరులు పాల్గొన్నారు



## ముస్లిం యూత్ ఆధ్వర్యంలో
# సేమియా పాయసం పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి31) సూర్యాపేట: రంజాన్ పర్వదినం సందర్భంగా సూర్యాపేట జిల్లా మునగాల మండలం లోని నర్సింహుల గూడెం గ్రామంలో సోమవారం ముస్లిం యూత్ ఆధ్వర్యంలో మతసామరస్యానికి ప్రతీకగా హిందూ, ముస్లిం భాయ్ భాయ్ అంటూ ముస్లిం యూత్ ఆధ్వర్యంలో సేమియా పాయసం పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మత పరమైన భావాలతో ఉండకుండా సోదరభావంతో ఐక్యంగా ఉండి దేశ అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం యూత్ సభ్యులు పాల్గొన్నారు







## మరికల్ గ్రామంలో
# ఘనంగా రంజాన్ సంబరాలు

ప్రజా గొంతుక,చౌడాపూర్:చౌడాపూర్ మండల ముస్లిం సోదరులు రంజాన్ పండుగను సోమవారం రోజున ఘనంగా జరుపుకున్నారు.రంజాన్ సందర్బంగా మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ప్రేమ,కరుణ, ఐకమత్యం సందేశాలతో సేవాతత్పరత, ఆధ్యాత్మికత వెల్లివిరిసే ఈద్ ఉల్ ఫితర్ పర్వదినం సందర్భంగా అల్లా కరుణా కటాక్షాలు అందరిపైన ఉండాలని,పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదర,సోదరీమణులు భక్తి,శాంతి, సౌభాగ్యంతో జరుపుకోవాలని ముస్లిం పెద్దలు ఆకాంక్షించారు.నెలరోజులపాటు కఠిన ఉపవాస దీక్షలు,ఖురాన్ పఠనం, ప్రార్థనలతో ముగిసిందని,ఇస్లాంపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు అని ముస్లిం పెద్దలు అన్నారు.ప్రేమ,శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీక రంజాన్ అని కొనియాడారు.చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామం లో రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ముస్లింలు వారి వారి స్థానిక ఈద్గాలు,మసీదుల్లో పెద్ద ఎత్తున ప్రత్యేక నమాజులు నిర్వహించారు.అనంతరం పిల్లలు,పెద్దలు ఆత్మీయ ఆలింగనాలు చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## చర్ల దుమ్ముగూడెం మండలాలో ఫైర్ ఇంజన్ లు
## ఏర్పాటు చేయాలి.దొడ్డి తాతారావు



ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల దుమ్ముగూడెం మండలాలో ఫైర్ ఇంజన్ లు ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కోరారు. దుమ్ముగూడెం మండలంలో పిరాయిగుడెం లో జరిగిన అగ్ని ప్రమాదంలో 30 లక్షల ఆస్తి నష్టపోయారు ఎన్నో సంవత్సరాలుగా కష్ట పడి కట్టుకున్న ఇళ్లు ఇతర వస్తువులు ఒక 10 నిమిషాలలో కాలిపోయాయి భద్రాచలం నుండి ఫైర్ ఇంజన్ వచ్చేసరికి కాళిన బూడిద మిగిలింది.ఎండలు తీవ్రంగా ఉండడంతో నీరు దొరకడం కూడా కష్టంగా ఉంది అదే మండలంలో ఫైర్ ఇంజన్ ఉండి ఉంటే చాల వరకు ఆస్తి నష్టం జరిగేది కాదు వెంటనే ప్రభుత్వం వారికి నష్టపరిహారం ఇచ్చి ఇళ్లు కూడా మంజూరు చేసి ఆ కుటుంబంలాను ఆదుకొని ఈ రెండు మండలాల్లో ఈ 3 నెలలు ఫైర్ ఇంజన్ లు మండల హెడ్ క్వాటర్లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## రంజాన్ వేడుకలకు హాజరైన కాంగ్రెస్ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్,(మార్చి 31) సూర్యాపేట: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కుద కుద లో పట్టణ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ తన్వీర్ హుస్సేన్ నివాసంలో వేడుకలకు హాజరై రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం లో కఠినమైన ఉపావాసదీక్షల అనంతరం ప్రపంచవ్యాప్తంగా ముస్లిం మత పెద్దలు రంజాన్ నిర్వహించుకోవడం సాంప్రదాయబద్ధంగా ఆనవాయితీగా వస్తుందని అన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.వారి వెంట మున్సిపల్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న, సిరివెళ్ల శబరినాథ్, తదితరులు ఉన్నారు

## అదుపు తప్పిన
# రైల్వే గేట్ వీల్ వైర్

రామకృష్ణాపూర్ వాసులకు తప్పని తిప్పలు





2025లో అయినా రైల్వే బ్రిడ్జి అవుతుందా అని గుసగుసలాడుతున్న క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజలు

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ నిత్యం ఏదో ఒక పని మీద రామకృష్ణాపూర్ నుండి మంచిర్యాలకి వెళ్లే పురపాలక ప్రజలకు నెలలో కనీసం నాలుగు నుండి ఐదు సార్లు నిరాశ ఎదురవుతుంది క్యాతనపల్లి రైల్వే బ్రిడ్జ్ స్టార్ట్ చేసి దాదాపు తొమ్మిది నుండి పది సంవత్సరాలు గడుస్తున్న రైల్వే ఫ్లైఓవర్ కాక పోవడంతో క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు కనీసం 2025 లో నైనా క్యాతనపల్లి రైల్వే బ్రిడ్జ్ ఓపెన్ అవుతుందా లేదా అని క్యాతనపల్లి మునిపాలిటీ ప్రజలు గుసగుసలాడుతున్నారు ఇప్పటి కైనా క్యాతనపల్లి రైల్వే బ్రిడ్జి తొందరగా పూర్తి చేసి క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజలకు అందుబాటులో తేవాలని కోరుతున్నారు



## రంజాన్ వేడుకలకు
# హాజరైన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి31) సూర్యాపేట: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో సోమవారం సూర్యాపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కరిముల్లా బేగ్ నివాసంలో రంజాన్ వేడుకలకు హాజరై రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని కఠినమైన ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పర్వదినాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో ముస్లింలు జరుపుకుంటారని అన్నారు.



## సీతారాంపురంలో రంజాన్ వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని జామా మసీదులో ముస్లిం మత పెద్దలు,ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆదివారం రంజాన్ పండుగను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ కే ఖాదర్ పాషా, జానీమియా,%ంన% మస్తాన్వలీ, ఎండి అబ్బాస్,%ంన% మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో ఘనంగా రంజాన్ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్,(మార్చి31) సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కేంద్రంలో సోమవారం ఈద్గాలో ముస్లిం మత పెద్దలను, ముస్లిం సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు జి,జగదీష్ రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ పలు ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు వారి నివాసాలకు వెళ్లి ఆతిధ్యం స్వీకరించానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మతసామరస్యానికి ప్రతీక అని ముస్లింలు ప్రపంచవ్యాప్తంగా సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటారని అన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని, సకాలంలో కరుణుడు వరించి పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు.ఆయన వెంట మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ సయ్యద్ సలీం, మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ రియాజ్, ముస్లిం మత పెద్దలు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా నిర్మించిన నర్సింగ్ కళాశాల భవనం

ప్రారంభించిన సింగరేణి మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం

ప్రజా గొంతుక న్యూస్ మార్చి 31 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ ప్రధాన ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన నర్సింగ్ కాలేజ్ నూతనంగా భవన3.46 కోట్లతో నిర్మించిన కాలేజీ ప్రారంభ కార్యక్రమం సీఎంఓ సుజాత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ బలరాం 2025 మార్చి 31 సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యరంగంలో నర్సుల పాత్ర చాలా కీలకమైనది. రోగుల సంరక్షణలో, వైద్యుల సూచనలను అమలు చేయడంలో, ఆరోగ్య విద్యను అందించడంలో నర్సులు కీలక పాత్ర పోషిస్తారు.నర్సులు రోగుల యొక్క శారీరక మరియు మానసిక అవసరాలను తీర్చడంలో ముఖ్యమైన పాత్రను పోషిస్తారు.వారు రోగులకు మందులు ఇవ్వడం, గాయాలను శుభ్రపరచడం, మరియు వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించడం వంటి పనులను చేస్తారు. సింగరేణి కళాశాల నందు 1960 సంవత్సరం నుండి ఇప్పటివరకు 825 మంది నర్సింగ్ విద్యను పూర్తి చేసుకొని సింగరేణి సంస్థలు 500 మంది 200 ప్రభుత్వ ఆసుపత్రులలో 153 మంది విదేశాల్లో ప్రవేట్ ఆసుపత్రిలో ఉద్యోగాలు పొందారని ప్రస్తుతం 54 మంది విద్యార్థులు కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారని 21 మంది పరీక్షలు రాసి ఫలితాల కోసం వెయిట్ చేస్తున్నారని ప్రస్తుతం ఉన్న జిఎన్ఎమ్ కోర్స్ తో పాటు బీఎస్సీ నర్సింగ్ కోర్స్ ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నామని, సింగరేణి ఉద్యోగుల పిల్లలతోపాటు ఇతర ఏరియాలో పిల్లలు కూడా నాణ్యమైన విద్యను అందించడమే మా లక్ష్యమని తెలిపారు. సింగరేణి సంస్థ కార్మికుల, ఉద్యోగుల సంక్షేమం విషయంలో ముందు వరుసలో ఉంటుందని కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు సింగరేణి ప్రధాని ఆసుపత్రికి మరియు ఏరియా ఆసుపత్రులను ఆధునికరించుకున్నామని అదేవిధంగా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులవలే సింగరేణి సంస్థలో పనిచేసే డాక్టర్లు నర్సులు మరియు ఉద్యోగులు మరింత నిశ్చయంతో పని చేయాలని తద్వారా రోగులకు బయట ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా మన దగ్గరనే నిర్ధారణ చేసి మెరుగన్న వైద్యం అందించగలమని తెలిపారు ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం, ఐఆర్ఎస్ డైరెక్టర్ సత్యనారాయణ రావు ,జిఎం పర్సనల్ వెల్ఫేర్ కవిత నాయుడు, జిఎ సివిల్ టి సూర్యనారాయణ ,గుర్తింపు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి హక్కులను
# కాలరాస్తున్న పాలక ప్రభుత్వాలు



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం :దుమ్ముగూడెం మండలంలో రేగుబల్లి గ్రామంలో బిఎస్పి దుమ్ముగూడెం మండల కమిటీ సమావేశం దుమ్ముగూడెం మండల పార్టీ ఇన్చార్జి కొప్పుల నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం లో ఉన్న భద్రాచలం దుమ్ముగూడెం చర్ల వెంకటాపురం వాజేడు మండలాలలో ఏజెన్సీ చట్టాలు తుంగలో తొక్కబడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు దశాబ్దాలుగా పాలిస్తున్నటువంటి పాలక ప్రభుత్వాలు ఐదవ షెడ్యూల్ తద్వారా చేయబడిన 1/70 ఎల్ టి ఆర్, పిసా, చట్టాలను అమలు చేయకుండా ఇష్టానుసారంగా ప్రైవేటు వ్యక్తులకు భూములు దారా దత్తం చేస్తూ ఆధిపత్య వర్గాల వ్యాపారస్తులకు అవకాశాలు కల్పిస్తూ అనుకూలంగా ఉంటూ రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తున్నాయని అన్నారు బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి రాగానే ఐదవ షెడ్యూల్ను పూర్తిస్థాయిలో అమలుపరిచి సంపదపై భూములపై పరిశ్రమలపై ఉద్యోగాలపై పూర్తిస్థాయిలో జనాభా ప్రాతిపదికన ఆదివాసులకు అవకాశం కల్పించి వారిని స్వయంపాలన దిశగా బిఎస్పి నడిపిస్తుందని అన్నారు ఈ సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ చరణ్ పార్టీ భద్రచలం నియోజకవర్గం ఇన్చార్జి గుర్రాల దుర్గాభవాని భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కుమ్మరి రామ్ భద్రాచల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్ నియోజకవర్గ కోశాధికారి కొప్పుల నారాయణ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు తుర్రం రాజు దుమ్ముగూడెం మండల ఉపాధ్యక్షులు జక్క వెంకట్, దుమ్ముగూడెం మండల ప్రధాన కార్యదర్శి కొండ ప్రవీణ్ దుమ్ముగూడెం మండలం కోశాధికారి ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ పండగ వేడుకల్లో
# పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం,పడమటి కేశవాపూర్ గ్రామంలో పవిత్ర రంజాన్ పండగను పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులందరికీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న శుభాకాంక్షలు తెలియజేశారు.రంజాన్ మాసం ఉపవాసం,ప్రార్థన,దానం,సేవా స్పూర్తి వంటి అత్యున్నత విలువలకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.త్యాగం,కరుణ,శాంతి, ప్రేమ,సామరస్యాన్ని చాటే రంజాన్ పండుగను,క్రమశిక్షణతో,ప్రశాంతంగా జరుపుకోవాలని ముస్లీంలకు సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముస్లిం సమాజ అభివృద్ధికి కట్టుబడి ఉందని ఆయన గుర్తుచేశారు. ముస్లిం సోదరులకు రంజాన్ వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు సీనియర్ నాయకులు జంగిటి విద్యా నాథ్. తాజా మాజీ సర్పంచ్ గిద్దల రమేష్. ఎర్రోళ్ల రాజు యాదవ్ .తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్వేతా వెంకన్న..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కట్కూరు గ్రామంలో గుండెపోటుతో మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తతమ్మడి శంకరయ్య వారి కుటుంబానికి చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేతా వెంకన్న 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అడగకుండానే ఆర్థిక సహాయం అందించిన వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్టు నరసింహులు , బొజ్జ వెంకటి, బొంబాయి ,యాదయ్య ,బొడ్డు వంశీ, బొడ్డు రమాకాంత్, బొడ్డు శ్రీకాంత్ తదితరులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన నూకల బాల్ రెడ్డి...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల నాయకుడు జ్యోతి భాస్కర్ మాతృమూర్తి గత కొన్ని రోజుల క్రితం విద్యుత్ ప్రమాదంలో మృతి చెందడంతో దశదినకర్మ సందర్భంగా వారి ఇంటికి మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనగుల శ్వేతా వెంకన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల తో కలిసి వెళ్లి పరామర్శించి వారి మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు పార్టీ ఏ కష్టం వచ్చినా అండగా ఉంటుందని మనోధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిటి విద్యనాథ్, గిద్దెల రమేష్, అఖిల్ మాల, తదితరులు పాల్గొన్నారు.




ముస్లిం సోదరుడు ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ఎండి గౌస్ ఇంటికి వెళ్లి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి...

## రంజాన్ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్





ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా తూర్పు 41వ డివిజన్లో 41వ డివిజన్ సోషల్ మీడియా ఇన్చార్జి,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ నివాసంలో రంజాన్ వేడుకలకు హాజరైన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని కఠినమైన ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పర్వదినాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో ముస్లింలు జరుపుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ ఇన్చార్జి తుమ్మరపల్లి రమేష్,మంద సతీష్,పోలేపాక భాస్కర్,మహమ్మద్ షరీఫ్,మహమ్మద్ ఫకీర్,బొల్లం సంజీవ్,మదూరి అశోక్,లక్క సురేందర్,వనపర్తి నరేష్,బొల్లెపల్లి ప్రభాకర్,యూత్ నాయకులు మైదం వంశీ,మైదం అబ్బాస్,మైదం బన్నీ,39వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గొర్రె చీరాలు తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువ మంది ధరకాస్తు చేసుకోండి

### - ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క



ప్రజా గొంతుక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లారాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువ మంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.

సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ...రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని కూకట్పల్లి ఎమ్మార్వో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ గౌతం పాల్గొని మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలో వార్డుల వారీగా ప్రజా పాలన కేంద్రం ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు జిల్లాలో ఇప్పటివరకు సుమారుగా 15,500 పైగా ఆన్లైన్లో దరఖాస్తులు రిజిస్టర్ అయ్యాయని కలెక్టర్ తెలిపారు మూడు రోజులు వరుస సెలవులు వచ్చినందున గడువు ముగింపు తేదీ పెంచాలని కలెక్టర్ కోరారు ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ గౌతం కూకట్పల్లి ఎమ్మార్వో ఆఫీస్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు కూకట్పల్లి ఎమ్మార్వో స్వామి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి గుట్టలో వేల ఏళ్ల కిందటి జంతువు ఎముక

### - డిస్కవరీ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి

ప్రజా గొంతుక డెస్క్ మానవుడు కొండ గుహల్లో జీవించినప్పుడు జంతువు లాగే జీవన విధానం కొనసాగించాడు .కొండ దిగిన తర్వాత పంటలు వేశాడు. పంట చేతికి రావడానికి నాలుగు నెలల వరకు పడుతుంది. అందుకనే అక్కడే స్థిర జీవితం గడిపాడు. పశు పోషణ చేశాడు .ఈ క్రమంలో ఆహార ఉత్పత్తిలో విప్లవం సాధించాడు. ఆనాటి పురా ఆవాస ప్రాంతాలలో నేటికీ అప్పటి మానవుడు భుజించిన జంతువుల అవశేషాలు కనిపిస్తాయి జనగామ జిల్లా కేంద్రం సమీపంలో పొట్టి గుట్ట దిగువన పాటిమీద మేక ,గొర్రె వంటి పెంపుడు జంతువుల ఎముకలను చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి గుర్తించారు. పంట సాగులో భాగంగా పాటిగడ్డను సాగుచేసే క్రమంలో రెండు ఫీట్ల లోతున మట్టి గడ్డకు పశు వుల దవడ ఎముక గుర్తించారు. ఎముకకు నాలుగు పల్లు, నోటి చివరలో చిన్న రంధ్రము గుర్తించారు. ఎముక పొడవును బట్టి మేకకు చెందినదిగా ప్రాథమికంగా గుర్తించారు. ఆవాస ప్రాంతంలో నలుపు, ఎరుపు మృణ్మయ పాత్ర(కుండ) ల ముక్కలలో లభించడం వలన శిలా యుగం మానవులు ఆహారంగా భుజించారని తెలుస్తున్నది.ఇప్పటి ఎముక తెల్లగా ఉంటుంది. ఏళ్లు గడిచేకొద్దీ రంగు మారుతుందని , కొంత తేలికగా ఉంటుందని పరిశోధకుడు తెలియజేసారు.పురావస్తు శాస్త్రంలో జంతు అవశేషాల అధ్యయనం ప్రత్యేకంగా ఉంటుంది. బ్రిటన్, లండన్ వంటి ఐరోపా దేశాలలో మాత్రమే వీటిని బోధించే విశ్వ విద్యాలయాలు ఉన్నాయి. ఈ ఎముక ఏ జంతువుది ? ఎన్ని సంవత్సరాల కిందటిదో తెలియాలంటే కార్బన్ డేటింగ్ పరీక్ష అవసరమై ఉంటుందని, ఖర్చుతో కూడుకున్నదని,విదేశాలకు పంపవలసి ఉంటుందని తెలియజేసారు. పురావస్తు శాఖ కోరితే వారికి అందజేస్తానని తెలియజేశారు.




## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

### –వరంగల్ తూర్పు బీఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇన్చార్జి తుమ్మరపల్లి రమేష్



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి గ్యాదే(నవీన్):వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇన్చార్జి తుమ్మరపల్లి రమేష్ మాట్లాడుతూ....గత నెల రోజులుగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో,ఉపవాస దీక్షలను పూర్తిచేసుకుని మానవాళి హితాన్ని ఆకాంక్షించే పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లి విరియాలని ఆకాంక్షిస్తూ,సోమవారం రోజున నిర్వహించుకుంటున్న రంజాన్ పండుగ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం మరియు 41వ డివిజన్ ముస్లిం సోదరులందరికీ పేరు పేరునా రంజాన్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



## కార్పొరేటర్ హమీద్ పటేల్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 31 (ప్రజాగొంతుక): శేరిలింగంపల్లి డివిజన్ డోయిన్స్ టౌన్ షిప్ లో రంజాన్ పండుగను పురస్కరించుకొని కొండపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిధులుగా నివాసానికి వెళ్లి “రంజాన్ ఈద్ ముబారక్” శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...పవిత్ర రంజాన్ పర్వదినాన్ని శాంతి, పరస్పర సహకారం, ఐక్యమత్యంతో జరుపుకోవాలని అన్నారు. ఆ అల్లా అనుగ్రహంతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మల్లేష్ గౌడ్, శ్రీశైలం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రంగనాథ స్వామి దేవాలయంలో ఘనంగా ఉగాది ఉత్సవాలు



శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 31 (ప్రజాగొంతుక): శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి గ్రామం శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఉగాది ఉత్సవాలలో పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రవికుమార్ యాదవ్,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉగాది ఉత్సవాలలో భక్తులు, నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని, భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ విశ్వవసు నామ సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.మీ బిడ్డగా ఇప్పటికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గొప్పగా ఆశీర్వదించారు రాబోవు రోజుల్లో కూడా ఇలానే మీ అందరి ఆశీర్వాదం అందించాలని కోరుకుంటున్నానన్నారు. అనంతరం రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ. ప్రకృతి తనను తను మార్చుకుంటూ, జీవితంలో మనకు ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ నూతన ఉత్తేజంతో మనం ముందుకు సాగాలని సూచించేదే ఉగాది పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,పలువురు ప్రముఖులు, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు, బీజేపీ శ్రేణులు, భక్తులు,గోపనపల్లి గ్రామం వాసులు, మహిళలు,పిల్లలు, స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదాపూర్ లో ఘనంగా రంజాన్ వేడుకలు...

### ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి ప్రతినిధి, మార్చి 31 (ప్రజాగొంతుక): పవిత్ర రంజాన్ మాసం చివరి రోజు ఈద్ – ఉల్– ఫితర్ సందర్భంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ లోని ఈద్గా వద్ద జరిగిన సామూహిక ప్రార్థనలో ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కువ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాల తో, రంజాన్ పండుగను జరుపకోవాలని ఆకాక్షించారు. అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన “గంగా జమునా తెహజీబ్” మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని ఎమ్మెల్యే గాంధీ అభిలషించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ముస్లిం సోదరులు, నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.